www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
18.07.2024
సంపుటి:2 సంచిక:274

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



## గడ్చిరోలి జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్

- 12 మంది మావోయిస్టులు హతం
- పెద్ద ఎత్తున ఆటోమేటిక్ ఆయుధాలు స్వాధీనం

..మిగతా 2 లో



## నేడు రైతుల మొబైల్స్ మోత మోగాలి

### ఆగస్టులోపే 3 దశల్లో రుణమాఫీ పూర్తి

- రూ.7 వేల కోట్లు రైతుల ఖాతాల్లోకి
- ఏ రాష్ట్రంలో లేని విధంగా రుణమాఫీ చేస్తున్నాం
- అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపిస్తున్నాం
- అన్నదాతల సంబురాలు అంబరాన్నంటాలి
- రుణమాఫీ రాహుల్ గాంధీ హామీ
- రూ.7 వేల కోట్లు రైతుల ఖాతాల్లోకి
- నేడు రూ. 1 లక్ష లోపు పంట రుణాలు మాఫీ
- వచ్చే నెలలో రూ. 2 లక్షల రుణాలు మాఫీ
- పీసీసీ కార్యవర్గ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి



" తెలంగాణ ప్రభుత్వం రైతులకు గుడ్ న్యూస్ చెబుతోంది. గురువారం సాయంత్రం 4 గంటల వరకు రూ. 1 లక్ష లోపు పంట రుణాలు మాఫీ అవుతాయి. రూ. 7 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాలో జమ చేస్తున్నారు. ల ఈ నెలాఖరులోపు లక్షన్నర రుణాలను మాఫీ చేసి వచ్చే నెలలో రూ. 2 లక్షల రుణాలను మాఫీ చేసి. రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేస్తారు. రుణమాఫీ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రజా భవన్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. రుణమాఫీ అయిన తర్వాత ప్రజల్లోకి వెళ్లి సంబరాలు చేసే అంశంపై దిశానిర్దేశం చేశారు.

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రుణమాఫీపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నదని దేశంలో ఏ రాష్ట్రంలో కూడా రూ. 31 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో జరగలేదని రేవంత్ రెడ్డి పార్టీ నేతలకు చెప్పారు. రుణమాఫీ చేస్తామని చెప్తే ఇది అసాధ్యం అని చాలా మంది అన్నారని రేవంత్ గుర్తు చేశారు. ఆర్థిక నిపుణులు కూడా

..మిగతా 2 లో



## మహిపాల్ రెడ్డికి పార్టీ ఏం తక్కువ చేసింది

### పార్టీ మారడానికి మహిపాల్ రెడ్డికి మనసు ఎట్లొచ్చింది

- మూడుసార్లు టికెట్ ఇచ్చాం..గెలిపించాం ఇది న్యాయమా..?
- గూడెం పోయినా కార్యకర్తలు గుండె ధైర్యాన్ని కోల్పోవద్దు
- పార్టీ మారిన ఎమ్మెల్యేలు మాజీలయ్యేంత వరకు నిద్రపోయేది లేదు..వదిలి పెట్టేది లేదు
- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టులో పోరాడుతాం
- పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు తథ్యం
- కాంగ్రెస్ హామీల్లో ఒక బస్సు తప్ప అంతా తుస్సే..
- కాంగ్రెస్ అన్నింటిలో విఫలం.. ప్రజల పక్షాన పోరాడుదాం.. ప్రభుత్వాన్ని నిలదీద్దాం
- పటాన్ చెరులో మళ్లీ ఎగిరేది గులాబీ జెండానే
- తెలంగాణలో భవిష్యత్తు బీఆర్ఎస్ పార్టీదే
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

**పటాన్ చెరు,విశాఖభారతి**

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ ఏం తక్కువ చేసిందని, పార్టీ మారడానికి ఆయనకు మనసు ఎలా వచ్చిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అగ్రహం వ్యక్తం చేశారు. మహిపాల్ రెడ్డికి మూడుసార్లు టికెట్ ఇచ్చి పార్టీ గౌరవించిందని, తాము, కార్యకర్తలు గల్లి గల్లి తిరిగి గెలిపిస్తే పార్టీ మారడం న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే 'గూడెం' పోయిన గుండె ధైర్యాన్ని కోల్పో వద్దు.. బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని కార్య కర్తలకు హరీష్ రావు ధైర్యం ఇచ్చారు.
బుధవారం సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం పట్టణంలోని కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ నేత ఆదర్శ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో హరీష్ రావు మాట్లాడారు. అధికారంలో ఉన్నప్పుడు పటాన్ చెరు నియోజక వర్గానికి నిధులు వరద ప్రవాహంగా అందించా మని, అడగడమే తడవుగా జీవోలు తీసుకొచ్చి నియోజకవర్గానికి అన్నింటిలో అగ్రగామిగా నిలిపామన్నారు. పార్టీకి కష్టాలు వస్తాయి.. పార్టీ ప్రతిపక్షంలో ఉంటది..15 ఏళ్లు అధికారంలో ఉన్నాం కదా.. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పార్టీని వీడడం అన్యాయ మన్నారు. వైసిపిలో టికెట్ రాక ఇబ్బంది పడితే మహిపాల్ రెడ్డికి తమ పార్టీ గుండెకు

..మిగతా 2 లో



## ఆర్ నారాయణ మూర్తికి అస్వస్థత

- నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స
- ప్రెస్ మీట్ లో కుప్పకూలిపోయిన పీపుల్స్ స్టార్
- ఆస్పత్రికి తరలించిన సహచరులు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

సినీరంగంలో పీపుల్ స్టార్ గా పేరొందిన దర్శకన టుడు, నిర్మాత ఆర్ నారాయణ మూర్తి అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయన్ను హాస్పిటల్‌కు తరలిం చారు. ప్రస్తుతం ఆయన నిమ్స్

..మిగతా 2 లో

## డెవిల్ డాగ్స్

### పసికందును చిదిమేసిన వీధికుక్కలు



- ఆడుకుంటున్న పసిబాలుడిపై దాడి
- హైదరాబాద్ లో మరోసారి సేమ్ సీన్
- నిద్రమత్తులో మున్సిపల్ సిబ్బంది
- ప్రజల నుంచి తీవ్ర విమర్శలు

హైదరాబాద్‌లో కుక్కల దాడులు నిత్యకృత్యమైపోయాయి. రోజు ఏదో ప్రాంతంలో కుక్కల దాడులు చూస్తూనే ఉన్నాం. తాజాగా మరో చిన్నారి ప్రాణం తీశాయి కుక్కలు. పాలకులు మారినా, కొత్త అధికారులు పగ్గాలు చెపడుతున్నా పరిస్థితిలో ఎలాంటి మార్పు ఉండటం లేదు. హైదరాబాద్‌లోని జవహర్‌నగర్‌లో ఇంటిబయట ఆడుకుంటున్న బాలుడిపై కుక్కలు మూకుమ్మడిగా దాడి చేశాయి.

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మంగళవారం రాత్రి విహాన్ అనే బాలుడు ఇంటి బయట ఆడుకున్న టైంలో కుక్కలు దాడి చేశాయి. విచక్షణరహితంగా పట్టి పీకేశాయి. స్థానికులు స్పందించి కుక్కలను తరిమేశారు. ఆ బాలుడిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విహాన్ పరిస్థితి విషమించింది. వైద్యులు ఎంతగా ప్రయత్నించినా పిల్లాడిని బతికించలేకపోయారు. ఈ ఉదయాన్ని ఆ బాలుడు చికిత్స తీసుకుంటూ కన్నుమూశాడు. ఎంతో ప్రేమగా పెంచుకున్న విహాన్ మృతితో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో కూరుకుపోయింది. విహాన్ లేడన్న తెలుసుకున్న ఆ తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. వారిని ఆపడం ఎవరి వల్లా కావడం లేదు. ఆ సీన్ చూసిన వారందరూ కంటతడి పెట్టుకున్నారు. వీది కుక్కల దాడిలో బాలుడు మృతి చెందిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. విహాన్ మృతి తనను ఎంతో కలచి వేసిందన్నారు రేవంత్. బవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇదే కాదు ఈ మధ్య కాలంలో ఇలాంటివి తరచూ జరుగుతున్నాయని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని తేల్చి చెప్పారు. వీధి కుక్కలు గురించి సమాచారం ఇచ్చేందుకు కాల్ సెంటర్ లేదా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. వీటితోపాటు దాడులు జరగకుండా చేపట్టాల్సిన చర్యలపై బ్లూక్రాస్ వంటి సంస్థలు, పశువైద్యు నిపుణులోత మాట్లాడాలని సూచించారు రేవంత్. ఇలాంటి టైంలో వేర్వేరు రాష్ట్రాలు ఎలాంటిజాగ్రత్తలు తీసుకుంటాన్నాయి అక్కడ ఎలాంటి విధానాలు అవలభిస్తున్నారో కూడా తెలుసుకొని వాటిలో మంచి

..మిగతా 2 లో



## అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం

- విపక్షాల ఉచ్చులో యువత పడొద్దు
- ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం
- 31వేల కోట్లతో రైతులకు రుణమాఫీ
- విద్య, వైద్య రంగాలను బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసింది

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. వచ్చే శాసనసభా సమావేశాల్లో జాబ్ క్యా లెండర్ కు విడుదల చేయబోతున్నట్లు తెలిపారు. వి ద్యార్థుల భవిష్యత్తు మాది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు.డీఎస్సీ ఇప్పటికే రెండు,మూడు సార్లు

..మిగతా 2 లో



## సిస్టమ్స్ లాగౌట్ చేస్తున్నారా?

- లేదంటే చాలా డేంజర్
- సైబర్ అటాక్స్ జరిగే ప్రమాదం
- నేనైతే రోజు షట్ డౌన్ చేస్తా
- ఇందుకోసం కంపెనీలు ఓ ఉద్యోగిని పెట్టుకోవాలి
- ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులకు మోడీ సూచనలు

..మిగతా 2 లో

## అంతులేని విషాదం

- క్వారీ గుంతలో పడి తండ్రీకొడుకు మృతి
- మరో వ్యక్తి కూడా.. తొలుత గుంతలో పడ్డ బాలిక
- కాపాడేందుకు వెళ్లి తండ్రి అతడి స్నేహితుడు మృతి
- సూర్యాపేట జిల్లాలో ఘటన



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

సూర్యాపేట జిల్లాలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. క్వారీ గుంతలో పడి తండ్రి కూతురు సహా మరో యువకుడు ప్రాణాలు కోల్పోయారు. సరదాగా క్వారీ చూసేందుకు వెళ్లి ప్రాణాలు కో ల్పోయారు. ఈ ఘటన ఆత్మకూరు ఎస్ మండలం బొప్పారం గ్రామంలో చోటు చేసుకుంది. ఘటన వివరాల్లోకి వెళితే.. శ్రీపాల్‌రెడ్డి, రాజు స్నేహితులు. ఇద్దరూ గత కొంత కాలంగా హైదరాబాద్‌లోనే ని వాసముంటున్నారు. రాజు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తుండగా.. శ్రీ పాల్ రెడ్డి బిల్డర్‌గా జీవనాన్ని సాగిస్తున్నాడు. అయితే మంగళవారం (జులై 16) బొప్పారం గ్రామంలో

..మిగతా 2 లో

## 4 నెలల్లో నైనీబ్లాక్ నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించాలి

- నిర్ణీత కాలంలో పూర్తయ్యేలా ప్రణాళికలు
- సింగరేణి ప్రతిష్ట స్థానికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉండాలి
- స్థానిక నిర్వాసితులకు పునరావాస పథకం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సింగరేణి సంస్థకు ఒడిశా రాష్ట్రంలో కేటాయించిన నైనీ బ్లాక్ నుంచి నాలుగు నెలల్లో ఉత్పత్తి ప్రారంభిం చాలని ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. సచివాలయంలో నైనీ బొగ్గు బ్లాకుపై ఇంధన శాఖ కార్యదర్శి రొనాల్డ్ రోస్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ఇతర అధికారులతో భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఇటీవలే భట్టి విక్రమార్క, ఒడిశా

..మిగతా 2 లో



# గడ్చిరోలి జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్

- 12 మంది మావోయిస్టులు హతం
- పెద్ద ఎత్తున ఆటోమేటిక్ ఆయుధాలు స్వాధీనం

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:** మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఈ సందర్భంగా సంఘటనా స్థలం నుంచి పెద్ద ఎత్తున ఆటోమేటిక్ ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కనీసం ఆరుగంటల పాటు ఎదురుకాల్పులు జరిగినట్లు సమాచారం. మధ్యాహ్నం సమయంలో ఎదురుకాల్పులు మొదలయ్యాయని.. సాయంత్రం 6 గంటల వరకు కొనసాగినట్లు అధికారులు తెలిపారు. కాల్పుల అనంతరం సంఘటనా స్థలంలో సోదాలు నిర్వహించగా.. ఇప్పటి వరకు 12 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి.
సంఘటనా స్థలంలో మూడు ఏకే47లు, కార్బైన్, ఎస్ఎల్ఆర్ సహా ఏడు ఆటోమేటెడ్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో తిప్పగడ దళం ఇన్‌చార్జి డీవీసీఎం లక్ష్మణ్ ఆత్రం ఉన్నట్లు గుర్తించారు. మావోయిస్టుల కోసం భద్రతా బలగాలు అటవీ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా.. భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య వందోలియా అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు జరిగాయి. ఘటనలో సీ60కి చెందిన పోలీస్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు జవాన్‌కు బుల్లెట్ గాయాలయ్యాయి. వారిద్దరిని నాగ్‌పూర్‌కు తరలించినట్లు గడ్చిరోలి ఎస్పీ నీలోత్‌పాల్ తెలిపారు. మృతుల్లో ఇద్దరు తెలుగువారు ఉన్నట్లుగా సమాచారం.

# డెవిల్ డాగ్స్

మొదటిపేజీ తరువాయి

విధానాలు అవలంభించాలన్నారు. కుక్క కాటుకు గురై ఆసుపత్రికి వచ్చే వాళ్లు నిరాశతో వెళ్లే పరిస్థితి ఉండకూడదని తేల్చి చెప్పారు రేవంత్. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వాసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో కుక్క కాటు చికిత్స మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జగిత్యాలలో కూడా ఇలాంటి దుర్ఘటన జరిగింది. బీర్పూర్ మండలం మంగెలలో ఇంటి బయట ఆడుకుంటున్న దేవేందర్ అనే ఏడేళ్ల బాలుడిపై కుక్క దాడి చేసింది. తీవ్రంగా గాయపరిచింది. వెంటనే కుటుంబసభ్యులు దేవందర్‌ను జిల్లా ఆసుపత్రికి తరలించారు. కుక్కల దాడిలో బాలుడి చెవి తెగిపోయింది. ఓ చిన్నారిని చూసి కుక్క పరుగెత్తుకొని వచ్చింది. అయితే ఆ చిన్నారి వేరే వైపునకు పరుగెత్తింది. ఇంతలో ఓ బండిపై ఉన్న దేవందర్ కిందికి దిగి వెళ్లి పోసాగాడు. అంతే అక్కడే ఉన్న కుక్క దేవందర్‌పై అటాక్ చేసింది. హైదరాబాద్ లో తరుచూ ఇటువంటి ఘటనలు జరుగుతున్నా మున్సిపల్ సిబ్బంది పట్టించుకోవడం లేదన్నా విమర్శలు వస్తున్నాయి. నిద్రమత్తులో జోగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# 4 నెలల్లో నైనీబ్లాక్ నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించాలి

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝిని కలిసి చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి ప్రతిష్ట స్థానికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పనిచేయాలన్నారు. సింగరేణికి 783 హెక్టార్ల అటవీ స్థలం అప్పగింతపై ఒడిశా సీఎం సానుకూలంగా స్పందించినందున ఆ రాష్ట్ర అటవీశాఖతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పనులు వేగంగా పూర్తయ్యేలా చొరవ చూపాలని భట్టి విక్రమార్క సింగరేణి అధికారులను ఆదేశించారు. స్థానిక నిర్వాసితులకు పునరావాస పథకం, కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలు, గ్రామ యువతకు ఉపాధి అవకాశాలపై తగిన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. ఛెండిపడ రోడ్డును విస్తరించడం, బలోపేతం చేయడం వంటి పనులపై ఆ రాష్ట్ర ఆర్ఎండీ శాఖతో సమన్వయం చేసుకొని త్వరగా పూర్తి చేయాలని చొరవ చూపారు.హైటెన్షన్ విద్యుత్తు లైనును ఒడిశా విద్యుత్ శాఖతో కలిసి వెంటనే నిర్మించాలన్నారు. పునరావాసం, నష్టపరిహారం అంశాలపై చర్చించే ఆర్.పి.డి.ఎ.సి. మీటింగ్ను అతి త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. నైనీ బొగ్గు బ్లాక్ను 2015 లో కేటాయించినప్పటికీ గడచిన ప్రభుత్వ నిరాసక్తత వల్ల ఇప్పటికీ బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కాలేదన్నారు. నైనీ నుండి బొగ్గు ఉత్పత్తికి ఇప్పుడు సానుకూల పరిణామాలు నెలకొన్నందున నిర్ణీత కాలంలో పూర్తయ్యేలా ప్రణాళికను రూపొందించాలన్నారు. రోజువారీగా నిర్దేశించుకున్న పనుల ప్రగతిపై సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. అక్టోబరులో నైనీ బ్లాకు నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించేందుకు కృషి చేస్తామని సింగరేణి సీఎండీ బలరాం తెలిపారు

# సిస్టమ్స్ లాగౌట్ చేస్తున్నారా?

- లేదంటే చాలా డేంజర్
- సైబర్ అటాక్స్ జరిగే ప్రమాదం
- నేనైతే రోజూ షట్ డౌన్ చేస్తా
- ఇందుకోసం కంపెనీలు ఓ ఉద్యోగిని పెట్టుకోవాలి
- ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులకు మోడీ సూచనలు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

డిజిటల్ ప్రపంచంలో జీవిస్తోన్న మనం నిత్యం హ్యాకింగ్, సైబర్ మోసాలు, వైరస్ దాడుల గురించి వింటున్నాం. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ అధికారులకు ఓ సూచన చేశారు. పని పూర్తయిన వెంటనే సిస్టమ్స్ లాగౌట్ చేయాలని చెప్పినట్లు ఓ జాతీయ మీడియా కథనం వెల్లడించింది. 'రోజూ పని పూర్తయిన వెంటనే మీ సిస్టమ్స్ లాగౌట్ చేస్తారా..? నేను చేస్తాను. సైబర్ భద్రత విషయంలో ఇది చాలా ముఖ్యం' అని మోదీ హెచ్చరించారు. రోజు చివర్లో అన్ని సిస్టమ్స్ లాగౌట్ అయ్యాయా..?లేదా..? చూసుకొనే పనిని ప్రతీ ఆఫీస్‌లో ఒక వ్యక్తికి అప్పగించాలంటూ సూచించారు. ఇంటికి వెళ్లేప్పుడు తన సిస్టమ్‌ను తానే లాగౌట్ చేసుకుంటానని చెప్పారు. వాటిని ఓపెన్ చేసి ఉంచటం వల్ల సైబర్ దాడుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని అధికారులతో అన్నారు. ఇటీవల సీనియర్ బ్యూరోక్రాట్లతో జరిగిన సమావేశంలో ప్రధాని ఈ హెచ్చరికలు చేశారు. ఈ మార్చిలో ప్రధాని మోదీతో మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ 'చాయ్ పే చర్చ'లో పాల్గొన్న సంగతి తెలిసిందే. ఆ సందర్భంగా తాను గేట్స్‌తో సైబర్ భద్రత గురించి చర్చించినట్లు చెప్పారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ వ్యవస్థలు సైబర్ దాడులకు గురైన నేపథ్యంలో సైబర్ భద్రత కేంద్ర ప్రభుత్వానికి కీలకాంశంగా మారింది. ఇక ఈ సమావేశం అనంతరం కేబినెట్ సెక్రటరీ ఆ దిశగా బ్యూరోక్రాట్లకు రాతపూర్వక ఆదేశాలు ఇచ్చారు. 'చాయ్ పే చర్చ'లో మోదీ, గేట్స్ డిజిటల్ టెక్నాలజీ గురించి చర్చించుకున్న సంగతి తెలిసిందే. ఈసందర్భంగా మోదీ మాట్లాడుతూ..''సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి నేను ఇష్టపడతా. కొత్త విషయాలను తెలుసుకోవడానికి చాలా ఉత్సుకతతో ఉంటా. మా అధ్యక్షతన జరిగిన జీ20 సదస్సులో ఏఐ టెక్నాలజీని వినియోగించుకున్నాం. ఏఐ శక్తిమంతమైనదే. కానీ.. దాన్ని మ్యాజిక్ టూల్‌గా ఉపయోగిస్తే అది తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది. సరైన శిక్షణ లేకుండా దీన్ని ఉపయోగిస్తే దుర్వినియోగమయ్యే ప్రమాదం ఉంది. తప్పుడు వ్యక్తుల చేతుల్లో పడితే వక్రమార్గంలో పయనిస్తుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో డీప్‌ఫేక్‌ను ఎవరైనా వినియోగించొచ్చు. డీప్‌ఫేక్‌తో నా గొంతును కూడా అనుకరించారు'' అని వెల్లడించిన సంగతి తెలిసిందే.

# నేడు రైతుల మొబైల్స్ మోత మోగాలి

మొదటిపేజీ తరువాయి

ఈ నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బందులు వస్తాయని చెప్పారని చిత్తశుద్ధి ఉంటే అన్ని సాధ్యమేనని తాము నిరూపిస్తున్నామన్నారు.
రుణమాఫీ రాహుల్ గాంధీ హామీ అని .. 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రాహుల్ గాంధీ రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అందుకే పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. నికర ఆదాయంగా ఉన్న రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి పదేళ్లు ప్రభుత్వాన్ని నడిపిన కేసీఆర్ 28 వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేకపోయారని గుర్తు చేశారు. లక్ష రుణమాఫీ కోసం ఐదేళ్లలో నాలుగు దఫాలుగా 25 వేల చొప్పున రుణమాఫీ చేశారని విమర్శించారు. రుణమాఫీ పై ప్రజల్లో లేనిపోని అనుమానాలు రేకెత్తించేలా బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని వారి ప్రచారాన్ని తిప్పి కొట్టాలని రేవంత్ పిలుపునిచ్చారు. రుణమాఫీ విషయంలో రైతూ నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని, ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదనిన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి ఈ నిర్ణయాన్ని తీసుకెళ్లాలని పలు సూచనలు చేశారు. రుణమాఫీ పై జాతీయ స్థాయిలో ప్రచారం చేయాలని నిర్ణయించుకున్నారు. పార్లమెంటు సభ్యులు రుణమాఫీపై ఢిల్లీలో చెప్పాలన్నారు. రేషన్ కార్డులేని ఆరు లక్షల మంది రైతు కుటుంబాలకు రుణమాఫీ అందిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. నాలుగు గంటల తర్వాత గ్రామ స్థాయిలో రుణమాఫీ సంబరాలు జరిగేలా చూడాలని పార్టీ నేతలకు సూచించారు. బైక్ ర్యాలీలు నిర్వహించాలన్నారు.





# ఆర్ నారాయణ మూర్తికి అస్వస్థత

మొదటిపేజీ తరువాయి

హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. డాక్టర్ బీరప్ప ఆధ్వర్యంలో ఆర్ నారాయణమూర్తికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేయగా.. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డాక్టర్లు స్పష్టం చేశారు. బుధవారం (జూలై 17) ఉదయం ప్రసాద్ ల్యాబ్స్ లో ఆర్ నారాయణమూర్తి ఓ ప్రెస్ మీట్‌కు హాజరయ్యారు. ఆ ప్రెస్ మీట్ లో నారాయణమూర్తి ఏమీ మాట్లాడలేకపోయారు. తనకు చాలా నీరసంగా ఉందని.. కళ్లు తిరుగుతున్నాయని నారాయణమూర్తి చెప్పారు. దీంతో ఆయన పక్కనే ఉన్నవారు నారాయణమూర్తిని వెంటనే నిమ్స్ ఆస్పత్రికి తీసుకొని వెళ్లారు. నారాయణమూర్తికి 2 నెలల క్రితమే గుండెకు బైపాస్ సర్జరీ జరిగింది. గుండె నాళాల్లో బ్లాకులు ఉండటంతో బైపాస్ సర్జరీ చేశారు. అప్పటి నుంచి గతంతో పోల్చితే కాస్త మెత్తగానే ఉంటున్నారు.

# అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం

మొదటిపేజీ తరువాయి



వాయిదా పడిందని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. మళ్లీ వాయిదా వేస్తే ఇప్పటికే చదువుకుంటున్న వారికి ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు. ప్రతిపక్షాల ఉచ్చులో యువత పడొద్దని విజ్ఞప్తి చేశారు. రేపు 31వేల కోట్లతో రైతులకు రుణమాఫీ చేయబోతున్నట్లు మంత్రి వెల్లడించారు. రంగారెడ్డి జిల్లాలోని కడ్తాల్లో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను ప్రారంభించారు. నిరుపేద బాలికలకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో గత యూపీఏ ప్రభుత్వం కేజీబీవీలను ప్రారంభించిందన్నారు. ఇప్పుడు తమ ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు.
విద్య, వైద్య రంగాలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని శ్రీధర్ బాబు ఆరోపించారు. తమ ప్రభుత్వం ఈ రెండింటికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఒక ప్రత్యేక కార్యాచరణతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. చెరుకూరుకు చిన్న, మధ్య తరహా పరిశ్రమను తీసుకొస్తామన్నారు. వనపర్తిలో ఐటీ పార్క్ను, సర్వారెడ్డి పల్లెలో రూ.800 కోట్లతో యువతకు భారీ ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో భాగంగా పెద్ద పరిశ్రమను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్లాలంటే కావాల్సింది విద్య అని చదువుకుంటే అన్ని రంగాల్లో రాణించవచ్చని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అనేక పోటీ పరీక్షలు తట్టుకుని వచ్చే ప్రభుత్వ ఉపాధ్యాయులను, ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తున్నామన్నారు. ధనిక రాష్ట్రం అయిన గత ప్రభుత్వం రూ.8 లక్షల కోట్ల అప్పు మిగిల్చింది అన్నారు. అప్పులను, వడ్డీలను చెల్లించుకుంటూ ఆరు గ్యారంటీ హామీలను అమలు చేస్తున్నామన్నారు. పంద్రాగస్టు లోపల రుణ మాఫీ చేస్తే రాజీనామా చేస్తా అని ఆరడుగుల వ్యక్తి అన్నారు. ఇప్పుడు చేస్తున్నాం మరి ఆయన ఏం చేస్తారో చూడాలి అని చమత్కరించారు. అందరూ ఆరోగ్యం, చదువుపట్ల శ్రద్ధపెట్టాలని మంత్రి సూచించారు.

# అంతులేని విషాదం

మొదటిపేజీ తరువాయి



బంధువుల ఇంట్లో శుభకార్యం ఉండగా.. ఆ కార్యక్రమానికి వారు తమ తమ కుటుంబాలతో సహా హాజరయ్యారు. అయితే మరుసటి రోజు అంటే ఇవాళ ఉదయం శ్రీపాల్ రెడ్డి, రాజు, ఆయన కుమార్తె ఉషా (12) సమీపంలో ఉన్న క్వారీని చూసేందుకు వెళ్లారు. ఒడ్డున నిల్చొని క్వారీని చూస్తుండగా.. ప్రమాదవశాత్తు ఉషా క్వారీ గుంతలో పడిపోయింది. గుంతలో నీరు ఎక్కువగా ఉండటంతో బాలిక మునిగిపోయింది. ఆమెను కాపాడే ప్రయత్నంలో తండ్రి రాజు, శ్రీపాల్‌రెడ్డి కూడా నీటిలోకి దూకారు. అయితే క్వారీ గుంత లోతు ఎక్కువగా ఉండటం.. వారికి ఈత రాకపోవటంతో ముగ్గురూ ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సాయంతో ముగ్గురి మృతదేహాలను బయటకు తీశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఒకే కుటుంబంలో తండ్రీ కుమార్తెలు మరణించటం, వారిని కాపాడే క్రమంలో మరో వ్యక్తి కూడా కన్నుమూయటంతో వారి వారి కుటుంబాల్లో తీరని విషాదం అలుముకుంది. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. చెరువులు, కుంటలు, రిజర్వాయర్లు నిండు కుండలా మారాయి. చాలా చోట్ల క్వారీ గుంతల్లో కూడా నీరు చేరింది. ఇటువంటి సమయంలో నీరు ఉండే ప్రదేశాలకు వెళ్లినప్పుడు జాగ్రత్తగా ఉండాలి. తెలియని ప్రదేశాలకు వెళ్లినప్పుడు నీటిలోకి దిగకపోటమే మంచిది. ఈత రాకుండా అస్సలు నీటిలోకి దిగకూడదు. తల్లిదండ్రులు కూడా పిల్లలపై ఓ కన్నేసి ఉంచాలి. తోటి స్నేహితులతో కలిసి చెరువులు, బావులు, కుంటల వద్దకు వెళ్లే ఛాన్స్ ఉంది కాబట్టి జాగ్రత్తగా ఉండాలి.

# మహిపాల్ రెడ్డికి పార్టీ ఏం తక్కువ చేసింది

మొదటిపేజీ తరువాయి



హత్తుకుని టికెట్ ఇచ్చి గెలిపించుకుందని గుర్తు చేశారు. ఎమ్మెల్యే వెళ్ళిపోయినంత మాత్రాన పార్టీ పోదని, పార్టీకి సిద్ధాంతం, కార్యకర్తలు ముఖ్యమన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంలో హైకోర్టుకు వెళ్ళమని, సుప్రీంకోర్టుకు సైతం వెళ్తామని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు మాజీలు అయ్యేంత వరకు నిద్రపోయేది లేదని, వాళ్లను వదిలి పెట్టేది లేదని ఆయన హెచ్చరించారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమని హరీష్ రావు అన్నారు. కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని, పటాన్ చెరు నియోజకవర్గంలో మళ్లీ ఎగిరేది గులాబీ జెండానే అని చెప్పారు. 2001లో కేసీఆర్ ఉద్యమాన్ని పిడికెడు మందితో ప్రారంభించారని, అప్పుడు కూడా కుట్రలు జరిగాయని, 14 ఏళ్లు శ్రమించి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మన 12 మంది ఎమ్మెల్యేలను తీసుకున్నాడని, అప్పుడు పార్టీ పని అయిపోయిందని అన్నోళ్లే కాలగర్భంలో కలిశారని, పార్టీ మాత్రం నిలబడిందన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారితే రాళ్లతో కొట్టాలని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కండువాలు కప్పుతున్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ జీవోలకు ముఖ్యమంత్రి చెప్పే మాటలకు పొంతన ఉండడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలం చెందిందని, 6 గ్యారంటీ హామీల్లో ఒక బస్సు తప్ప అన్ని తుస్సుమన్నాయని ఎద్దేవ చేశారు. కెసిఆర్ పాలనకు ఇప్పటి రేవంత్ రెడ్డి పాలనకు ప్రజలు తేడా గమనిస్తున్నారని చెప్పారు. రైతు రుణమాఫీ విషయంలో మాటలు చెబుతూ సీఎం రేవంత్ రెడ్డి రైతులకు కోతలు విధిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో ఎక్కడైనా సరే ఒకేసారి అధికారంలోకి వస్తదని రెండవసారి గెలవదని, తెలంగాణలో భవిష్యత్తు బీఆర్ఎస్ పార్టీ దేనని, ఏ ఎన్నికలు వచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పటాన్ చెరు నియోజకవర్గంలో కార్యకర్తలు ధైర్యాన్ని కోల్పోవద్దని, తనకు సిద్దిపేట దూరం అని పటాన్ చెరు దగ్గర అన్నారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా ఆదుకుంటానని, కష్టకాలంలో పార్టీ వెంట ఉండి పార్టీ కోసం నిజాయితీగా పనిచేసే కార్యకర్తలకు కంటికి రెప్పలా కాపాడుకుంటామని, వారికి గౌరవం దక్కే విధంగా తాను బాధ్యత తీసుకుంటానని హరీష్ రావు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనా చారి, మాజీ శాసనమండలి చైర్మన్ వెన్నవరం భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కుర సత్యనారాయణ, భారతీనగర్ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ బి.రాములు గౌడ్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లెపల్లి సోమిరెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, శ్రీధర్ చారి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానికులకే ఉద్యోగాలా?

- కర్ణాటక ప్రభుత్వ నిర్ణయంపై తీవ్ర దుమారం
- తాము వెళ్లిపోతామంటూ కంపెనీల హెచ్చరికలు
- స్థానికులకు నైపుణ్యాలు పెంచాలంటూ సూచన

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ప్రైవేటు రంగ ఉద్యోగాల్లో స్థానికులకు తప్పనిసరిగా రిజర్వేషన్లు కల్పించాలని కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ప్రైవేటు సంస్థల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ నిర్ణయంపై పునరాలోచన చేయాలని నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ కోరింది. ఇటువంటి ఆంక్షలు విధిస్తే, నైపుణ్యం కలిగిన అభ్యర్థుల కొరత ఏర్పడి, సాఫ్ట్‌వేర్ కంపెనీలు తరలివెళ్లడానికి దారితీస్తాయని ఆందోళన వ్యక్తం చేసింది.''కర్ణాటక స్టేట్ ఎంప్లాయిమెంట్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఫ్యాక్టరీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ బిల్, 2024 ఆమోదం పొందడం తీవ్ర అసంతృప్తికి గురిచేసింది. అందులో ఉన్న నిబంధనలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాం. అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతోన్న వేళ.. తాజా బిల్లులోని నిబంధనలతో అవి వెనక్కి వెళ్లే ప్రమాదం ఉంది. అందుకే, బిల్లును ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. తీవ్ర పోటీతత్వం నెలకొన్న నేటి తరుణంలో ఆంక్షలు విధిస్తే.. నైపుణ్యం కలిగిన అభ్యర్థుల కొరత ఏర్పడి, సంస్థలు వేరే చోటుకి తరలిపోవచ్చు'' అని నాస్కామ్ పేర్కొంది.ఇదే అంశంపై ప్రైవేటు రంగ నిపుణులు, సంస్థల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇలాంటి నిర్ణయాలతో కంపెనీలు రాష్ట్రం నుంచి వెళ్లిపోతాయని, పెట్టుబడులు ఆగిపోతాయని ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్ఓ మోహన్‌దాస్ పాయ్ హెచ్చరించారు. సాంకేతిక రంగంలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని, దానిని ప్రభావితం చేసే బిల్లుని అనుమతించకూడదని బయోకాన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ ఛైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా సూచించారు. నైపుణ్యమున్న సిబ్బంది నియామకాల విషయంలో మినహాయింపులు ఉండాలన్నారు.

# ధోతీ ధరించిన రైతుకు మాల్ లో నో ఎంట్రీ

- ధర్నాతో దిగివచ్చిన మేనేజ్మెంట్
- సన్మానంతో స్వాగతం



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:** కర్ణాటక రాజధాని బెంగళూరులోని మాల్‌లో ఓ రైతుకు అమానవీయ ఘటన ఎదురైంది. ధోతీ ధరించారన్న కారణంతో ఆ రైతును మాల్ సిబ్బంది లోపలికి అనుమతించలేదు. ఈ విషయం వెలుగులోకి రాగానే మాల్ ఎదుట రైతు సంఘాలు ఆందోళనకు దిగాయి. ఈ సంఘటనతో ఆగ్రహించిన రైతు సంఘాల నాయకులు, ఆ రైతుకు క్షమాపణలు చెప్పాలని భద్రతా సిబ్బందిని డిమాండ్ చేశారు. దీంతో ఆ భద్రతా సిబ్బంది రైతుకు క్షమాపణలు చెప్పారు. హావేరికి చెందిన నాగరాజు తన తండ్రి ఫకీరప్పతో కలిసి సినిమా చూసేందుకు మంగళవారం బెంగళూరులోని జీటీ మాల్కు వెళ్లారు. అయితే ఫకీరప్ప ధోతీ ధరించిన కారణంగా మాల్ భద్రత సిబ్బంది ఆయన్ను అడ్డగించి లోపలికి వెళ్లనీయలేదు. ఆయన ప్యాంట్ ధరించి వస్తే లోపలికి అనుమతిస్తామని సిబ్బంది తెలిపారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో రైతు సంఘాల నాయకులు బుధవారం ఉదయం మాల్ ఎదుట ఆందోళనకు దిగారు. ఆ రైతుకు, అతడి కుమారుడికి క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మాల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, లేదంటే వేలాది మంది రైతులతో నిరసనకు దిగుతామని రైతు నేత కురుబూర శాంతకుమార్ హెచ్చరించారు. దీంతో ఆ భద్రతా సిబ్బంది వారికి క్షమాపణలు చెప్పారు.రైతు సంఘాల నిరసనతో భద్రత సిబ్బంది తమ తప్పును ఒప్పుకున్నారు. ఇక నిరసన అనంతరం నిర్వాహకులు ఫకీరప్పను మాల్లోకి ఆహ్వానించి ఆయనను ఘనంగా సన్మానించారు.



# స్నాతకోత్సవం...ప్రతిభకు పట్టం

- **యాంటిడిప్రెసెంట్స్ , యాంటీలిపిడెమిక్" చికిత్సల కోసం నానోపార్టికల్స్ ఆధారిత డ్రగ్ డెలివరీ పై పరిశోధనలు**
- **గీతం విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ రేట్**
- **పీహెచ్‌డీ పట్టా పొందిన కొండాపురం పరమేశ్వర్**

**ఇబ్రహీంపట్నం , విశాలభారతి:**గురునానక్ ఇన్స్టిట్యూషన్ టెక్నికల్ క్యాంపస్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం నిర్వర్తిస్తున్న యాచారం గ్రామానికి చెందిన కొండాపురం పరమేశ్వర్ "యాంటిడిప్రెసెంట్స్ , యాంటీలిపిడెమిక్" చికిత్సల కోసం నానోపార్టికల్స్ ఆధారిత డ్రగ్ డెలివరీ పై చేసిన పరిశోధనలకు గీతం విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. మంగళవారం బెంగుళూరు లో 15వ స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్ర రంగానికి చెందిన అతిరథ మహారథులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థులకు డాక్టర్ రేట్ అందజేశారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ వెనుక ఉన్న ప్రఖ్యాత విజనరీ ఇంజనీర్ సుధాంశుమణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గీతం యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ సువేందు కుమార్ సాహూ మార్గదర్శకత్వంలో కొండాపురం పరమేశ్వర్ పరిశోధన దృష్టి సారించారని , అతని వినూత్న విధానం ఔషధ శాస్త్రాలలో గణనీయమైన పురోగతిని సూచిస్తూ, దుష్ప్రభావాలను తగ్గించేటప్పుడు ఔషధ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందనీ సాహు తెలిపారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ మాట్లాడుతూ తన విజయానికి దారి తీసిన సహకార ప్రయత్నాలను వివరించారు. గీతం విశ్వవిద్యాలయం యువ శాస్త్రవేత్తలకు అత్యాధునిక పరిశోధనలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తుందని అన్నారు. ప్రొఫెసర్ డాక్టర్ సువేందు కుమార్ సాహూకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురునానక్ ఇన్‌స్టిట్యూషన్స్ టెక్నికల్ క్యాంపస్ నాయకత్వం, వైస్ చైర్మన్ సర్దార్ గగన్ దీప్ సింగ్ కోహ్లీ, షైనీ, డైరెక్టర్ వెంకట్ రావు, జాయింట్ డైరెక్టర్ పి. పార్థసారథి, ప్రిన్సిపల్ షేక్ హరున్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీసీ చైర్మన్ కు శుభాకాంక్షల వెల్లువలు



**ఇబ్రహీంపట్నం , విశాలభారతి:**వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్పొరేషన్ (ఎంబీసీ) తెలంగాణ రాష్ట్ర చైర్మన్ గా వడ్డెర సామాజిక వర్గానికి చెందిన జెరిపేటి జైపాల్ నియమితులయ్యారు. బుధవారం హైదరాబాద్ లోని డిఎస్ఎస్ భవన్ లో పదవి బాధ్యతలు , ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ హాజరయ్యారు. జైపాల్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ వడ్డెర కులాన్ని ప్రభుత్వం గుర్తించి జైపాల్ కి రాష్ట్ర ఎంబిసి చైర్మన్ పదవి బాధ్యతలు ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.




# అజయ్ యాదవ్ మేయర్ గా బాధ్యతల స్వీకరణ

- **హజరైన వజ్రెష్ యాదవ్, పోగుల నరసింహ రెడ్డి**

**బోడుప్పల్ , విశాలభారతి:**బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ బుధవారం నాడు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని మేయర్ చాంబర్ లో మేయర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్, బోడుప్పల్ నగర అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ లు హాజరయ్యారు.



# అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ టిపిఆర్ నివాసంలో సాయిబాబా పూజ



**పటాన్ చెరు,విశాలభారతి:**అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి నివాసంలో శ్రీ షిరిడి సాయిబాబా పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా షిరిడి సాయిబాబా మాలాధారణ చేసిన భక్తులు, చైర్మన్ పాండురంగారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా, భజన కార్యక్రమాలు నిర్వహించారు. 21 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో సాయిబాబా దీక్ష నిర్వహిస్తున్నట్లు చైర్మన్ టిపిఆర్ తెలిపారు. కార్యక్రమంలో కే.కరుణాకర్ రెడ్డి, రుశ్వంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# వెళ్లారు.. తిరిగి వచ్చారు

- **సొంత గూటికి చేరిన బీఆర్ఎస్ నేతలు**
- **కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన హరీష్ రావు**

**పటాన్ చెరు,విశాలభారతి:**కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు తిరిగి సొంత గూటికి చేరారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా భారతి నగర్ డివిజన్ విద్యుత్ నగర్ కాలనీకి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పాటీ సత్యనారాయణ, బీఆర్ఎస్ భారతినగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు దేవేందర్ చారి, బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు జావిద్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పట్టణంలోని భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి నివాసంలో జరిగిన సమావేశానికి మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీలో వెళ్లిన పాటీ సత్యనారాయణ, దేవేందర్ చారి, జావిద్ బీఆర్ఎస్ నేత ఆదర్శ్ రెడ్డి అధ్వర్యంలో తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. మాజీ మంత్రి హరీష్ రావు వారికి గులాబీ కండువాలు వేసి బీఆర్ఎస్ పార్టీలో ఆహ్వానించారు.




# మంచి పనికి రివార్డ్ లేకపోతే పనిష్మెంట్

- **సిపి రాచకొండ సుధీర్ బాబు ఐపిఎస్**

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**రాచకొండ పరిధిలో పనిచేస్తున్న అధికారులు మంచి పని చేస్తే వారికి రివార్డ్ ఇస్తామని లేకపోతే పనిష్మెంట్ ఇస్తామని సిపి రాచకొండ సుధీర్ బాబు ఐపిఎస్ హెచ్చరించారు. సంస్థాన్ నారాయణపూర్ పొలిస్టేషన్ లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ బాధితుల నుండి లంచం తీసుకున్నట్లు వివిధ సోషల్ మీడియాలో వచ్చిన వార్తల మీద విచారణ జరిపి సూర్య నారాయణను రాచకొండ సిపి బుధవారం సస్పెండ్ చేశారు.




# హర్షవర్ధన్ రెడ్డిని సన్మానించిన ఉపాధ్యాయులు

- **తెలంగాణ పిడి , పిఈటి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక**

**ఇబ్రహీంపట్నం , విశాలభారతి:**తెలంగాణ ఉద్యమ నాయకుడు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డిని తెలంగాణ ఫిజికల్ డైరెక్టర్ , పీఈటీ ల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆయనను సన్మానించారు. వ్యాయామ ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ చిరకాల స్వప్నం పిఈటి అప్గ్రేడెషన్ అని దానికోసం అహర్నిశలు ప్రభుత్వానికీ అనుసంధానంగా ఉంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రభుత్వ ఉన్నత అధికారులను కలుస్తూ అనునిత్యం కృషి చేసినందుకు హర్షవర్ధన్ రెడ్డిని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియలో రంగారెడ్డి జిల్లాకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపామని చెప్పారు.. ఈ సందర్భంగా గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ఉపాధ్యాయులందరికీ ప్రమోషన్ ఇచ్చిందని తెలిపారు. మిగతా సమస్యలను త్వరగా పరిష్కరం అయ్యేలా చోరవ తీసుకుంటానని తెలిపారు. రాబోయేకాలంలో తప్పనిసరిగా ప్రభుత్వ బడుల్లో వ్యాయామ ఉపాధ్యాయుడు ఉండేలా ప్రభుత్వాన్ని ఒప్పించి, ప్రతి సంవత్సరం బడ్జెట్ లో పాఠశాలల్లో ఆట వస్తువులకోసం అధిక మొత్తంలో బడ్జెట్ ఇచ్చేలా ప్రభుత్వము దృష్టికి తీసుకెళ్ళి ప్రభుత్వ బడులు బలోపేతం అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డినీ తెలంగాణా పిడి , పిఈటి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బాబయ్య, ప్రధాన కార్యదర్శి మహ్మద్ సాబెర్ , బసవరాజు , ప్రతాప్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, దేవదాస్, విద్యాసాగర్,చంద్రమోహన్,ఆంజనేయులు,రామచంద్రుడు, నరసింహులు,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# జెరిపాటి జైపాల్ కు శుభాకాంక్షలు తెలిపిన కాట

**పటాన్ చెరు,విశాలభారతి:**తెలంగాణ రాష్ట్ర మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాసెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన జెరిపాటి జైపాల్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. హైదరాబాద్ మసబ్ ట్యాంక్ లోని సంక్షేమ భవన్ లో బాధ్యతల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని జెరిపాటి జైపాల్ కు శుభాకాంక్షలు తెలిపారు. పుష్ప గుచ్ఛం అందించి శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవిందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, శివనందం తదితరులు పాల్గొన్నారు.



# మడ్ ఫోర్ట్ లో బస్తి సమస్యల పరిష్కారం

- **కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్**

**విశాలాభారతి,కంటోన్మెంట్ :**కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధి ఉత్తరయ్య హాట్స్,కొమురయ్య హాట్స్,అంబేద్కర్ హాట్స్, బస్తీలలో బస్తిలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ పర్యటించారు.బస్తీ వాసులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బస్తివాసులు డ్రైనేజ్, రోడ్లు, మంచినీరు సదుపాయం, దోమల బెడద, నల్లాలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చి వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సమస్యలన్నీ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.బస్తీలో మంచినీరు ట్యాంక్ పగిలిపోయిన విషయం తీసుకున్న ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారితో మాట్లాడి కొత్త ట్యాంకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అనంతరం ఉత్తరయ్య హాట్స్ బస్తీ వాసి ప్రమాదవశత్తు కాళ్లు పడిపోవడంతో మంచానికి పరిమితమయ్యారని తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. వైద్యం కోసం గాంధీ సూపర్డెంట్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బస్తీ వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# ట్యాంకుబండ్ పై పండుగ సాయన్న విగ్రహాన్ని పెట్టాలి

- **ఓయూలో పండగ సాయన్న ముదిరాజ్ జయంతి**
- **రెడ్డి శీను ముదిరాజ్**

**సికింద్రాబాద్, విశాలభారతి:**తెలంగాణ పేదల పెన్నిధి పాలమూరు ముద్దుబిడ్డ పండగ సాయన్న ముదిరాజ్ జయంతిని బుధవారం ఓయు ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో రెడ్డి శీను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది డాక్టర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ మాట్లాడుతూ పాలమూరు జిల్లా నవాబుపేట మండలం మెరుగుకొనిపల్లిలో పేద కుటుంబంలో జన్మించిన పండుగ సాయన్న తన చిన్నతనం నుండే పేదరికంలో ఉన్న ప్రజలకు ఆకలి తీర్చడం కోసం అక్రమార్కుల అక్రమ సొమ్మును దోచి పేదప్రజల కు పంచిన మహాయోదుడని అన్నారు. 150 సంవత్సరాలక్రితమే సమ సమాజం గురించి అలోచించి అమలు పరిచిన మహావ్యక్తి యొక్క జీవిత చరిత్రను పాఠ్యాంశముగా చేర్చాలని ట్యాంకుబండ్ పై పండుగ సాయన్న విగ్రహాన్ని పెట్టాలని పేర్కొన్నారు. పండుగ సాయన్న జయంతి వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఓయు విద్యార్థి నాయకులు అల్లుడు జగన్ ముదిరాజ్, నిజ్జిన రమేష్ ముదిరాజ్, ప్రకాష్ ముదిరాజ్, అంజి ముదిరాజ్, వెంకట్ ముదిరాజ్, స్వామి ముదిరాజ్, పాల్గొన్నారు



# పొన్నం ప్రభాకర్ ని కలిసిన కొత్తపల్లి తిరుపతి

- **విద్య, వైద్యం ప్రభుత్వ ప్రాదాన్యత అంశాలు**
- **మంత్రి పొన్నం ప్రభాకర్**

**సికింద్రాబాద్, విశాలభారతి:**ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ ప్రభుత్వ బిసి సంక్షేమం మరియు రవాణాశాఖ మాత్యలు పొన్నం ప్రభాకర్ ని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సిరిసిల్ల నియోజకవర్గంలో జరిగిన భారీ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటి నుండి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మరియు ప్రజాపాలన గురించి ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రికి తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్య మరియు వైద్యం రెండూ కూడా ప్రభుత్వ ప్రాదాన్యత అంశాలని చెప్పారు. అంతేకాకుండా నిరుద్యోగులకు ప్రభుత్వం ఎపుడూ అండగా ఉంటుందని అందువలన ఎవరూ అధైర్య పడవద్దని తెలిపారు. నిరుద్యోగులు పరీక్షలు రాసి ఉద్యోగాలు సాధించాలని జీవితంలో స్థిరపడాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో పులిగంటి వేణుగోపాల్ కాంగ్రెస్ నాయకులు,శివశంకర్, పులిగంటి సురేష్, రవీందర్, రాజేందర్, కుమార్, శ్రీనివాస్, ప్రసాద్, సంతోష్, మహేష్, రాము, పాల్గొన్నారు.

# రామగుండం ఓపెన్‌కాస్ట్ గనిలో ప్రమాదం

- **మట్టి పెళ్లలు పడి ఇద్దరు మృతి**
- **మారో ఇద్దరు స్వల్పగాయాలు**



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
పెద్దపల్లి జిల్లా రామగుండం పరిధిలోని లద్నాపూర్ ఓపెన్‌కాస్ట్ 2లో ప్రమాదం జరగడంతో ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే ఇద్దరు చనిపోగా మరో ఇద్దరు స్వల్పగాయాలతో బయటపడ్డారు. పైప్‌లైన్ లీకేజీని అరికట్టేందుకు ఒక ఫిట్టర్‌తో పాటు మరో ముగ్గురు కార్మికులు మరమ్మతులు చేస్తుండగా పక్కనే ఉన్నమట్టి దిబ్బలు కూలినట్లు ప్రత్యక్షసాక్షులు తెలిపారు. మట్టిదిబ్బలు కూలడంతో అందులో కూరుకుపోయిన ఫిట్టర్ వెంకటేశ్వర్లుతో పాటు జనరల్ మజ్దూర్ విద్యాసాగర్ ఊపిరాడక చనిపోయారు. మరో ఇద్దరు కార్మికుల్లో శ్రీనివాస్ రాజు, సమ్మయ్య స్వల్పగాయాలతో బయటపడ్డారు. మట్టిలో కూరుకుపోయిన ఇద్దరి మృతదేహాలను గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతిని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకొని బోరున విలపించారు. సింగరేణి అధికారుల నిర్లక్ష్యం మూలంగానే ఈ ప్రమాదం జరిగిందని కార్మిక నాయకులు ఆరోపించారు. మృతి చెందిన కార్మిక కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం అందించాలని, ఘటనకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎల్లో, రెడ్ కార్డుల పేరుతో కార్మికులను వేధింపులకు గురిచేయడం సరైన విధానం కాదన్నారు. మరోవైపు ఈ ఘటనపై సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ స్పందించారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చిన బలరామ్, ప్రమాద ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించారు. ఇటువంటి ప్రమాదాలు భవిష్యత్లో జరగకుండా పటిష్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని స్థాయిల అధికారులను, ఉద్యోగులకు సూచించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com




# రెండవ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేర్పుల మల్లికార్జున్

**అశ్వాపురం, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రెండవ ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న రెండవ ఏఎన్ఎం లను పర్మనెంట్ చేయాలని బుధవారం నాడు అశ్వాపురం మండలంలో ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేర్పుల మల్లికార్జున్ మాట్లాడుతూ సమ్మె సందర్భంగా చర్చల్లో భాగంగా రెండవ ఏఎన్ఎంల ఉద్యోగాలను పర్మినెంట్ చేయడమా లేదా గ్రాస్ శాలరీ ఇవ్వడమా అని, పని ఒత్తిడి తగ్గించాలి అనేదానిపై ఒక కమిటీని ఏర్పాటు చేసారన్నారు. కానీ ఇంతవరకు ఆ కమిటీ సమావేశమైంది లేదు మా సమస్యలపై మాట్లాడింది లేదు, మా సమ్మె విరమించిన నాలుగు రోజులకే కొత్త యాప్స్ తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ యాప్స్ తో గతంలో కంటే ఇప్పుడు పని ఒత్తిడి ఇంకా రెట్టింపు అయింది. గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్నటువంటి రెండవ ఏఎన్ఎం లు ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 18 న కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుంది అని ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేర్పుల మల్లికార్జున్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కె .ఇందిర, రెండవ ఏఎన్ఎంలు నాగమణి, బావని, రాజేశ్వరి, వెంకమ్మ, శారద, రాములమ్మ, కల్పన, వెంకటలక్ష్మి , సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.




# సీతారామ ప్రాజెక్టు జలాలను ఏజెన్సీ ప్రాంతాలకు మరలించాలి

- మణుగూరు ఎస్డిఎల్ సి సభ్యురాలు సున్నం భూలక్ష్మి

**బూర్గంపాడు, విశాలభారతి:** మన నీళ్లకే మనం పోరాడాలని మణుగూరు ఎస్ డి ఎల్ సి సభ్యురాలు సున్నం భూలక్ష్మి అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ జలాలను భద్రాద్రి కొత్తగూడెం, మెహబూబా బాద్ జిల్లాల ఏజెన్సీ ప్రాంతాలకు మరలించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం, మణుగూరు ఎస్ డి ఎల్ సి సభ్యురాలు సున్నం భూలక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం నాడు కృష్ణసాగర్ పంచాయతీ పరిధిలోని చింతాలక్ష్మీ నగర్ లో జరిగిన ప్రచార కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత నెల 19వ తేదీ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,నీటిపారుదల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్ వేశారని త్వరలో సీతారామ ప్రాజెక్టు నీళ్లను పాలేరు చెరువుకు సప్లై చేస్తామని చెప్పారని గోదావరి నీళ్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని ప్రతి ఎకరాకు అందిస్తామని లక్ష్యంతో అశ్వాపురం మండలం కుమ్మరిగూడెంలో సీతారామ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించి జిల్లా పరిధిలో సాగునీరు త్రాగునీరు అందించాల్సి ఉండగా అందుకు భిన్నంగా వ్యవహరిస్తే ఆందోళన తప్పదని వారు తెలిపారు. మన కంట్లో కారం నోట్లో దుబ్బ కొట్టి గోదావరి నీళ్లను కృష్ణ ఆయకట్టు స్థిరీకరణకు తరలించకపోబోతున్న సమయంలో ఉమ్మడి జిల్లా మంత్రులు దీని వ్యతిరేకించాలన్నారు. మన నీళ్లకై మనం పోరాడుదాం మన వ్యవసాయానికి త్రాగునీరు అవసరాలకు ఖర్చు కాగా మిగులు జలాలను ఇతర ప్రాంతాలకు తరలించుకుపోవటానికి ఆదివాసీలుగా మాకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆమె తెలిపారు, ఈ అంశంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మెహబూబాబాద్ జిల్లాలలో ప్రజల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మరియు అనుబంధ ప్రజా సంఘాల భద్రాచలం మణుగూరు సబ్ డివిజన్ నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, జక్కం కొండలరావు, దుర్గం ప్రణయ్, మంగీలాల్, పెదగోని ఆదిలక్ష్మి, కొడిమి రాధ, కప్పల సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక బెల్ట్ షాపులపై చర్యలు చేపట్టాలి

- సామాజిక కార్యకర్త కర్నే బాబురావు
- మణుగూరు ఎక్సైజ్ సీఐకి వినతి పత్రం అందజేత



**మణుగూరు, విశాలభారతి:** ఏరియాలో చట్ట వ్యతిరేకంగా నడుస్తున్న బెల్ట్ షాపులపై చర్యలు చేపట్టాలని కోరుతూ సామాజిక కార్యకర్త కర్నే బాబురావు బుధవారం మణుగూరు ఎక్సైజ్ సీఐ కి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనల ప్రకారం మైన్స్ కి వైన్స్ దూరంగా ఉండాలని కానీ అందుకు విరుద్ధంగా పీవీ కాలనీ మల్లారం గేటు నుండి సింగరేణి మెయిన్ చెక్ పోస్ట్ వరకు ఇప్పటి ముప్పడిగా బెల్ట్ షాపులు మూడు క్వార్టర్లు ఆరు హాఫ్ లుగా నడుస్తున్నాయని దీంతోపాటు మణుగూరులో అనేక చోట్ల బెల్ట్ షాపులు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఎక్సైజ్ శాఖ ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ఆయన ప్రశ్నించారు, రోడ్ల పక్కనే బెల్ట్ షాపులు నిర్వహిస్తుండడంతో గనులలో కావచ్చు బి టి పి ఎస్ కావచ్చు పలు పరిశ్రమలలో విధులకు హాజరయ్యే కార్మికులు లేదా విధులు ముగించుకుని ఇంటికి వెళ్లే కార్మికులు ఎవరైనా వీటికి ఆకర్షితులు అయ్యే అవకాశం ఉందని ప్రమాదాలకు కూడా ఆస్కారం ఉందని ఆయన అన్నారు. అధిక రేట్లు కూడా వసూలు చేస్తున్నారని వెంటనే ఎక్సైజ్ మరియు పోలీస్ శాఖ సింగరేణి యాజమాన్యం సమన్వయంతో బెల్ట్ షాపులు బంద్ చేయించాలని వినతిపత్రంలో కోరినట్లు కర్నే బాబురావు తెలిపారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో ఆలేరు మున్సిపాలిటీ

- ప్రజా సమస్యలను తీర్చడంలో పాలక వర్గం ఫెయిల్
- ఆలేరు మున్సిపల్ అభివృద్ధిని ఎమ్మెల్యే పట్టించుకోవాలి




**ఆలేరు, విశాలభారతి:** ఆలేరు పట్టణంలో బుధవారం రోజున సిపిఎం పోరుబాటలో భాగంగా ఆలేరు మున్సిపాలిటీలోని శివాలయం నుండి ఆయిల్ మిల్, మీదుగా రైస్ మిల్ వరకు ఉన్నటువంటి మురుగు కాలువను సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని మురుగు కాలువలు దాదాపు 30 సంవత్సరాలు పూర్వం నిర్మాణం జరిగాయని అవి చాలా చోట్ల శిధిలావస్థకు చేరాయని వాటిని పునర్నిర్మాణం చేయకపోవడం వలన ఎక్కడికక్కడ కూలిపోయి మట్టితో కప్పబడ్డాయని శివాలయం నుండి ఆయిల్ మిల్ వరకు ఉన్నటువంటి ప్రధాన కాలువ నిండిపోవడం వలన సుభాష్ నగర్ లోని మహాలక్ష్మి రైస్ మిల్ కటిక బస్తీ పాత ఎమ్మార్వో కార్యాలయం వీధులలో మురుగు కాలువలు ఎక్కడికక్కడ నిండిపోయాయని ములుగు నీరు ఇండ్లలోకి చేరి ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని దోమలు విపరీతమైన దుర్గంధంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. అనేకసార్లు పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ కంటి చూపు చర్యగా అర కొర సిబ్బందితో పూడిక తీయడం వలన ఎలాంటి ప్రయోజనం లేదని ఈ ప్రాంతంలో ఎక్కడ చూసినా మోరీల దగ్గర చెత్తాచెదారం మోరీలు నిండిపోయ కంపు కొడుతున్నటువంటి వాసనతో ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మురుగు కాలువల నిర్మాణం కోసం ఎన్నిసార్లు పాలకవర్గం అధికారులను మొరపెట్టుకున్న నిధులు లేవని తప్పించుకుంటున్నారని ప్రజల సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైనారని అన్నారు. కాబట్టి స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పందించి ఈ ప్రాంతంలో మురుగు కాలువ నిర్మాణం కోసం తమ నిధులను కేటాయించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని సిపిఎం బృందం డిమాండ్ చేశారు.





# కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి నివాసంలో సందడి

- కార్పొరేటర్ ఇంటికి విచ్చేసిన మాజీ మంత్రి హరీష్ రావు
- భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు
- పార్టీ నాయకులు, కార్యకర్తలతో కళకళలాడిన కార్పొరేటర్ సింధు ఇల్లు

**పటాన్ చెరు,విశాలభారతి:** భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి నివాసం బుధవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సందడిగా మారింది. సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం పట్టణంలోని కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఇంటికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు వచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత వీ.ఆదర్శ్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ శాసనసభాపతి మధుసూదన్ చారి, శాసనమండలి మాజీ ప్రొటెం చైర్మన్ వీ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కే.సత్యనారాయణ, కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా రాణి బాల్ రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ కార్పొరేటర్లు తొంట అంజయ్య యాదవ్, శంకర్ యాదవ్, బీఆర్ఎస్ నేతలు కోలన్ బాల్ రెడ్డి, మల్లెపల్లి సోమిరెడ్డి, వెంకటేశం గౌడ్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీగా తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలతో కార్పొరేటర్ సింధు నివాసం కళకళలాడింది. ఇటీవల పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ ప్రజా పతినిధులు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నాయకులను కలిసి ధైర్యం చెప్పడానికి మాజీ మంత్రి హరీష్ రావు వచ్చిన సందర్భంగా ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పార్టీ కార్యకర్తలు చేసిన జై తెలంగాణ, జై కెసిఆర్ నినాదాలు మార్మోగాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలను గమనించిన మాజీ మంత్రి హరీష్ రావు సంతోషం వ్యక్తం చేశారు. కొంత మంది ముఖ్య నాయకులను మాత్రమే కలిసి ధైర్యం చెబుదామని వచ్చానని, అయితే ఇంత భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావడం చూస్తుంటే మీరే నాకు ధైర్యం ఇచ్చినట్టు అయ్యిందని మాజీ మంత్రి హరీష్ రావు చెప్పడం విశేషం. హరీష్ రావు వచ్చిన సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు హుషారుగా, ఉత్సాహంగా కనబడ్డారు. హరీష్ రావుతో వారు ఫోటోలు, సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు. ఇదిలా ఉండగా త్వరలోనే బిఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జిని నియమిస్తారని ప్రచారం జరుగుతోంది.





# భక్తిశ్రద్ధలతో ఘనంగా మొహర్రం వేడుకలు

- పీరీలఊరేగింపు,నిమజ్జనం
- భక్తులను ఆకట్టుకున్న వివిధ రకాల వేషాధారణలు
- మొహర్రం వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు



**చిగురుమామిడి,విశాలభారతి:** మొహర్రం వేడుకలను కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో కుల మతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా పీరీలను గ్రామంలోని పలు విధుల గుండా ఊరేగించి ఉత్సవాలను జరిపారు.మొహర్రం వేడుకలకు కొండాపూర్ గ్రామంలో ప్రత్యేకత ఉండడంతో వివిధ గ్రామాల నుంచి పట్టణం నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఈ మొహరంలో వేడుకల్లో పాల్గొన్నారు. మసీదులలో ప్రత్యేకంగా అలంకరించిన పేర్లకు ఆయా గ్రామాల్లోని భక్తులు పూలు దట్టీలు కట్టి మొక్కలు చెల్లించుకున్నారు.రాత్రి భక్తులు వివిధ రకాల వేషాధారణలతో వచ్చిన వారిని ఆకట్టుకున్నారు. అసైదుల అంటూ డప్పు చప్పులతో అలైబలై కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. కొండాపూర్ గ్రామంలో వరం పట్టుట అనే కార్యక్రమానికి భక్తుల నుండి అనూహ్య స్పందన లభిస్తుంది. కొండాపూర్ గ్రామంలో ఈ మొహరం వేడుకలను గ్రామాలను పలుకుల సంఘాలు కమిటీగా ఏర్పడి నిర్వహిస్తున్నట్లు పలువురు తెలిపారు.ఈ కార్యక్రమంలో బింగి లక్ష్మీనారాయణ,పిల్లి రమేష్, చీకుట్ల రాజు,చీకుట్ల సదయ్య, సబ్బని సంపత్,మీస శ్రీనివాస్,పైడిపల్లి రాజశేఖర్ గౌడ్,ఎండి కాశీం,కమల్, కనగండ్ల సతీష్,మాడిశెట్టి కిరణ్ కుమార్,,కనగండ్ల అజయ్,జొన్నగడ్డల మహేంద్ర పటేల్, పోతరవేని హరీష్ యాదవ్,పైడిపల్లి సంతోష్ గౌడ్,మావురపు అశోక్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి



**అనంతగిరి, విశాలభారతి:** గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని పాలారం ఆవాస గ్రామమైన రంగయ్య గూడెం గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. రంగయ్య గూడెం గ్రామానికి చెందిన షేక్ లాల్ సాబ్ వయస్సు 37 వృత్తిరీత్యా ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ కుటుంబ సభ్యులతో జీవనం కొనసాగిస్తున్నాడన్నారు. రోజు మాదిరిగానే ఉద్యోగానికి వెళ్లినట్లు తెలిపారు. చాతిలో నొప్పి రావడంతో ముందస్తుగానే ఆస్పత్రికి వెళ్లిన ఫలితం లేకపోవడంతో గుండెపోటుతో మృతి చెందినట్లు తెలిపారు మృతునికి భార్య ఇద్దరు కుమారులు తెలిపారు. తనయుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ఆర్తనాధాలతో కన్నీరు మున్నీరు అయ్యారు.

# రెండు లక్షల రుణమాఫీతో తీరనున్న రైతుల కష్టాలు

- రైతన్నల రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యం
- యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు
- టీజీఎస్ఎస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గుగులోతు నరేష్ నాయక్



**మరిపెడ, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినా రైతు రుణమాఫీ మార్గదర్శకాలు చూసి రైతన్నల కళ్ళలో ఆనందం వెల్లివిరిసిందని నరేష్ నాయక్ అన్నారు.మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతన్నల కష్టాలు తీర్చడం కోసము రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని రైతన్నల రాజ్యం కాంగ్రెస్తోనే సుసాధ్యమవుతుందన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి త్వరలో రైతు భరోసా విది విధానాలు విడుదల చేయనుంది అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచందర్ నాయక్ కు రైతన్నలు ఎల్లప్పుడు రుణపడి కాంగ్రెస్ ప్రభుత్వని జీవితాంతం గుర్తుచుకుంటారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్నా ఈ చారిత్రతకమైన నిర్ణయం చరిత్రలో ఒక ఘట్టంగా మిగిలిపోతుందన్నారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 13 మధ్యకాలంలో రైతులు తీసుకున్న రుణాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షలు మాఫీ చేస్తుందన్నారు.



# హిందూ ముస్లింల పండుగ మొహరం

**శాలిగౌరారం, విశాలభారతి:** మాదారం గ్రామంలోని మొహరం పండుగను హిందువులు ముస్లింలు కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ ఎంపిటిసి నోముల జనార్ధన్ ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తోటకూరి పరుశురాం, యాకూబ్ పాషా బాబా లతీఫ్ పాషా హస్సేన్ మొహరం పండుగ ఉత్సవాలలో అల్లా ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ హిందువులు ముస్లింలు కలిసి మొహరం పండుగను ఘనంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని గ్రామంలోని మొహరం పండుగను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# బోనాల పండుగ చెక్కుల పంపిణీ

- పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్, బండి రమేష్,

**కూకట్ పల్లి, విశాలభారతి:** తెలంగాణ ఆశడమాసం బోనాల పండుగ ఉత్సవాల్లో భాగంగా కూకట్పల్లి నియోజకవర్గంలోని వివిధ ఆలయాలకు చెక్కుల పంపిణి కార్యక్రమం కూకట్పల్లి సీతారామచంద్ర స్వామి ఆలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్ ధర్మపురి ఎం ఎల్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జి బండి రమేష్ లతో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు లు సీతా రామచంద్ర స్వామి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆలయాల ప్రతినిధులకు చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సీనియర్ నాకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వేముల నరేష్ కు అంతిమ వీడ్కోలు

- నరేష్ భౌతిక ఖాయనికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే, మాజీ జడ్పీ చైర్మన్

**శాలిగౌరారం, విశాలభారతి:** తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు వేముల నరేష్ అనారోగ్య సమస్యతో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. నరేష్ కు భార్య, ఇద్దరు కొడుకులు, బిడ్డా ఉన్నారు.ఈ సందర్భంగా నిమ్స్ ఆస్పత్రిలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం తెల్లవారుజామున నరేష్ భౌతిక ఖాయనికి నివాళీలు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం వేముల నరేష్ స్వగ్రామమైన ఊటుకూరు గ్రామంలో ఆయన భౌతిక కాయానికి నల్గొండ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప, జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి, డాక్టర్ చెరుకు సుధాకర్ ,మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి,జీడీ భిక్షం,అన్నెబొయిన సుధాకర్, అయితగోని వెంకన్న గౌడ్, వేముల అందీప్, వేముల గోపీనాథ్ ,మద్దెల సందీప్, మానుకోట ప్రసాద్ సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు డేవిడ్ కుమార్, ఇందూరు సాగర్ ,కిరణ్ పలువురు నివాళులు అర్పించారు. పలువురు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి ప్రజా గాయకుడుగా పేరు తెచ్చుకున్న నరేష్ అకాల మరణం చెందడం బాధాకరమని పలువురు దిగ్భ్రాంతికి గురయ్యారు . సాంస్కృతిక కళాకారులు, వేముల పుష్ప ఆధ్వర్యంలో కళాకారులతో పెద్ద ఎత్తున అంతిమయాత్ర నిర్వహించి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో కళాకారులు ,ఏపూరి సోమన్న, గిద్దె రామ నర్సయ్య,పెరాల యాదగిరి, సుక్క రామనరసయ్య , వసంత, భిక్షపతి , పల్స నిర్మల, సాయి, ధనశేఖర్, ఎర్ర అనుదీప్ , వేణు,వేముల శ్రవణ్,వేముల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తా

- **పటేల్ రమేష్ రెడ్డి**

**సూర్యాపేట, విశాలభారతి** సూర్యాపేటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తానని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఆరెగూడెం, దాస్ తండాకు చెందిన వివిధ పార్టీల నాయకులు పులగం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పటేల్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బలోపితంలో భాగంగానే పార్టీలో చేరికలని స్పష్టం చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లోను కాంగ్రెస్ దే గెలుపు ఖాయమని అన్నారు. ఇంజనీర్ల బృందంతో ఇప్పటికే సూర్యాపేట అభివృద్ధిపై ప్రణాళిక రూపొందించడం జరిగిందని, పేట అభివృద్ధికి 61 కోట్లు ఎస్టిమేషన్ రూపొందించామన్నారు. అంతేకాకుండా పిల్లలమర్రి, మూసి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి పర్యాటక కేంద్రాలుగా మారుస్తానని తెలిపారు. బిఆర్ఎస్ మునిగిపోయిన పడవని, కాలేశ్వరం మాదిరిగా కుంగిపోయిందని ఇప్పుడో.. అప్పుడో కొట్టుకపోవడం ఖాయమన్నారు. సూర్యాపేట ను సిద్దిపేట తరహాలో అభివృద్ధి చేసేలా కృషి చేస్తున్నానని తెలిపారు. సూర్యాపేటలో మూడు సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని అందులో భాగంగానే భాగంగానే రెండు లక్షల రుణమాఫీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ డైరెక్టర్ ముదిరెడ్డి రమణా రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు శ్రీనివాస్, దారావత్ వెంకన్న నాయక్, డాక్టర్ రామ్మూర్తి, షపి ఉల్లా, వెలుగు వెంకన్న, పారుక్, మారిపెళ్ళి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పైపులైన్లు ధ్వంసం చేసిన టిఆర్ఎస్ నాయక్ కార్యకర్తలు

- **సంబదిత శాఖాధికారులకు పిర్యాదు చేసిన బాదితులు.**
- **దారికోసమే దౌర్జన్యం.**
- **అమ్ముతావా,దారిస్తావా అంటూ బెదిరింపు**



**కురవి, విశాలభారతి:** కొత్తూరు సి గ్రామానికి చెందిన వీరిశెట్టి ఉపేందర్, అను వ్యక్తికి చెందిన వ్యవసాయ భూమి పంట సాగుకై అదే గ్రామానికి చెందిన పక్క గెట్టు రైతు మద్దెల వెంకన్న అనుమతితో సుమారు ఏడు సంవత్సరాల క్రితం పైప్ లైన్ వేసుకోవడం జరిగింది.ఇన్నేళ్ళ తర్వాత తమ భూమిలో నుండి వెళ్ళనివ్వనంటూ మద్దెల వెంకన్న కుమారుడు నరేష్, జలగం వెంకన్నలు(మద్దెల వెంకన్న అల్లుడు) జేసిబి సహాయంతో పైప్ లైన్ ను ధ్వంసం చేశారని బాదిత రైతు ఉపేందర్ తెలిపారు. గత సంవత్సరం క్రితం ఇదే విషయమై సీరోల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా వారు విచారించి ఇరువురుని సమన్వయం చేసి పైప్లైన్ ను పునరుద్ధరణకు మద్దెల వెంకన్న, కుమారుడు నరేష్,జలగం వెంకన్నలు, అంగీకరించారని తెలిపారు. ఇన్నాళ్లు మౌనంగా ఉండి ఇప్పుడు గత నెల రోజుల నుండి తన భూమిని అమ్మాలని అమెరికాలో ఉంటున్న మద్దెల సురేష్ తండ్రి మద్దెల వెంకన్న వారిపై ఒత్తిడి చేయడంతో దానికి వారు నిరాకరించడంతో వారు లేని సమయంలో అమెరికాలో ఉంటున్న మద్దెల సురేష్ ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యులు దౌర్జన్యంగా పైప్లైన్ ను ధ్వంసం చేసి, తనపై కక్ష్యపూర్వకంగా మద్దెల నరేశ్, విపిఎస్, ధర్మారం, జలగం వెంకన్నలు వారి నాన్నగారైన వీరిశెట్టి వెంకటయ్య, సుగుణమ్మ, పై దాడికి ప్రయత్నించారని బాధితుడు ఉపేందర్ వాపోయాడు. ఘటనపై రాష్ట్ర డిజిపి, జిల్లా కలెక్టర్, ఆర్డీవో లతో పాటు సంబదిత శాఖాధికారుల కు పిర్యాదు చేశామని బాదితుడు ఉపేందర్ తెలిపారు.



## విశాలభారతి ఎఫెక్ట్.. రోడ్డుకు మరమ్మతులు

- **లక్ష్మీపురం రోడ్డుకి మరమ్మత్తులు**
- **హర్షం వ్యక్తం చేస్తున్నగ్రామస్తులు**

**కరకగూడెం, విశాలభారతి :** బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో ప్రధాన రహదారి "ఈ రోడ్డును బాగు చేసేవారు లేరా" అనే శీర్షిక సోమవారం ప్రచురించడంతో మండల ఎంపీడీవో దేవ వర కుమార్, కార్యదర్శి శ్రీజ, స్పెషల్ ఆఫీసర్ మోహన్ బాబు, స్పందించి బుధవారం నాడు గ్రావెల్ పోసి ప్రజలకు రోడ్డును అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దేవ వర కుమార్, స్పెషల్ ఆఫీసర్ మోహన్ బాబు, కార్యదర్శి శ్రీజ మాట్లాడుతూ సమస్యను తమ దృష్టికి తీసుకొచ్చిన "విశాల భారతి" తెలుగు పత్రిక వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయడమే తమ బాధ్యత అని వారన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల గ్రామపంచాయతీ లోని అన్ని గ్రామాలలో ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని బ్లీచింగ్ క్లోరినేషన్ పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నామని వారు తెలిపారు. ప్రజల దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్యను పరిష్కరించిన "విశాల భారతి" తెలుగు దినపత్రికకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మోహన్ బాబు, కార్యదర్శి శ్రీజ, కారోబార్ ఉప్పలి, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కాదు బాధల పాలన

- **ఎక్కడి సమస్యలు అక్కడే**
- **యాత్రలో భాగంగా కర్నె రవి వ్యాఖ్యలు**



**మణుగూరు, విశాలభారతి:** పినపాక నియోజకవర్గంలో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని, ప్రజల బాధలతో నియోజకవర్గము తల్లడిల్లుతోందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాపాలన కాదు సమస్యల పాలన నడుస్తోందని మణుగూరుకు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త అడ్వకేట్ కర్నె రవి తీవ్ర ఆరోపణలు చేశారు. సామాజిక కార్యకర్త కర్నె రవి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు బుధవారం నాడు పల్లె యాత్ర లో భాగంగా మణుగూరు మండలంలోని గుట్ట మల్లారం గ్రామ పంచాయతీ లో జయశంకర్ నగర్ లో పల్లెయాత్ర ప్రారంభించారు. ఈ యాత్రకు ముఖ్య అతిథిగా ప్రముఖ సామాజిక కార్యకర్త చేబ్రోలు లీల ప్రసాద్ రవికి సంఘీభావం తెలిపి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం రవి ప్రజలతో మాట్లాడి పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. యాత్రలో మల్లేపల్లి సింగరేణి భూ నిర్వాసితులు సింగరేణి సంస్థ కూ భూములు ఇచ్చి మాకు ఉపాధి లేకుండా పోయిందని, ఇప్పుడు మమల్ని పట్టించుకునే నాథుడే లేడని వాపోయారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లుకు మిషన్ భగీరథ నీళ్ళు రావడం లేదని చెప్పారు. వారి ప్రధాన సమస్యలైన సైడ్ డ్రైనేజీ, విద్యుత్ వీధి లైట్లు, విద్యుత్ లైన్లు, కుక్కలు విపరీతంగా పెరిగిపోయి రోడ్డుపై పోతున్న వారిని కరుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు తమ గోడు తెలిపారు. సామాజిక కార్యకర్త లాయర్ కర్నె రవి మరియు పినపాక నియోజకవర్గం యువజన నాయకుడు సాగర్ యాదవ్ కలిసి అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కర్నే రవి హామీ ఇచ్చారు.

# పేటలో ఘనంగా తొలి ఏకాదశి పూజలు



**సూర్యాపేట, విశాలభారతి** ఉగాది తర్వాత వచ్చే పండుగలలో మొదటి పండగ అయిన తొలి ఏకాదశి వేడుకలను బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో శ్రీ సత్య సాంబశివ స్వామి వారికి పంచామృతములతో అభిషేకం నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు భక్తులు స్వయంగా స్వామి వారి గర్భగుడిలోకి ప్రవేశించి తమ అస్వహస్తాలతో అభిషేకం చేసుకునే విధంగా ఏర్పాటు చేశారు. తొలి ఏకాదశి పర్వదినాన సందర్భంగా సామూహికంగా శ్రీ రమ సహిత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

**శ్రీ విశ్వనాథ స్వామి దేవాలయంలో:**
తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా తహసిల్దార్ రోడ్డులోని శ్రీ విశ్వనాథ స్వామి దేవాలయంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో వర్షాలు పడి రైతులంతా సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు.

**పలు దేవాలయాల్లో పూజలు:**
తొలి ఏకాదశి సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, సాయిబాబా దేవాలయంలో భక్తులు తెల్లవారి నుండి పోటెత్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు.



## సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

**చింతపల్లి విశాల భారతి** చింతపల్లి మండల పరిధిలోని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆర్.ఎం.పి పిఎంపి గ్రామీణ వైద్యుల శిక్షణ పూర్తిచేసిన వారికి ప్రభుత్వ గుర్తుస్తూ , శిక్షణ పొందని వారికి కూడా శిక్షణ ఇచ్చి గుర్తింపు పత్రాలను ఇస్తానని ముఖ్యమంత్రి ప్రకటించిన సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతూ చింతపల్లి మండల గ్రామ వైద్య సోదరులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యుల సంఘం అధ్యక్షులు ఏకుల సైదులు, ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,ఈసీ మెంబర్స్ ఎండి ఖలీల్,గౌరవ సలహాదారులు ఎస్ ఎస్ చారి,నాగార్జున చారి,ప్రచార కార్యదర్శి చందు,అరుణ్ కుమార్,రవి,గౌరవ అధ్యక్షులు ఎండి నిజాముద్దీన్,వెంకటయ్య,కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ,నవీన్ చారి,శివ,జంగయ్య,నరసింహారాజు,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పైపులైన్ ధ్వంసం చేసిన వెంకన్నలపై చర్యలు తీసుకోవాలి

- **పంచాయతీ కార్యదర్శి మద్దెల నరేష్ ని సస్పెండ్ చేయాలి**
- **న్యాయం చేయాలని వేడుకుంటున్న బాధితుడు వీరిశెట్టి ఉపేందర్**



**కురవి, విశాలభారతి:** దారి ఇవ్వాలంటూ లేదంటే చంపుతామని బెదిరింపులకు దిగుతున్న మద్దెల వెంకన్న, అతని కుమారుడు పంచాయతీ కార్యదర్శి మద్దెల నరేష్ లపై చర్యలు తీసుకోవాలని బాధితుడు వీరశెట్టి ఉపేందర్ స్థానం పోలీస్ స్టేషన్ తో పాటు డిజిపి, రెవిన్యూ రాష్ట్ర సెక్రెటరీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ లకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మండలం కొత్తూరు (సి) గ్రామానికి చెందిన వీరిశెట్టి ఉపేందర్ అను వ్యక్తికి 10 ఎకరాల సాగు వ్యవసాయ భూమి ఉంది. అట్టి వ్యవసాయ భూమి పంట సాగుకై అదే గ్రామానికి చెందిన పక్కగెట్టు రైతు మద్దెల వెంకన్న అనుమతితో సుమారు ఏడు సంవత్సరాల క్రితం పైప్ లైన్ వేసుకోవడం జరిగింది. గత ఏడాది తమ భూమిలో నుండి వెళ్ళనివ్వనంటూ మద్దెల వెంకన్న, తన కుమారుడు నరేష్, జలగం వెంకన్నలు(మద్దెల వెంకన్న అల్లుడు) జేసీబీ సహాయంతో పైప్ లైన్ ను ధ్వంసం చేశారని బాదిత రైతు ఉపేందర్ తెలిపారు. అట్టి విషయమై సీరోల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా వారు విచారించి ఇరువురుని సమన్వయం చేసి పైప్లైన్ ను పునరుద్ధరణకు మద్దెల వెంకన్న కుమారుడు నరేష్, జలగం వెంకన్నలు అంగీకరించారని తెలిపారు. ఇన్నాళ్లు మౌనంగా ఉండి ఇప్పుడు గత నెల రోజుల నుండి తన పక్కన ఉన్నా ఎకరం ముప్పై గుంటల భూమిని అమ్మాలని, లేదంటే పైపులైన్ ధ్వంసం చేస్తామని పంచాయతీ కార్యదర్శి మద్దెల నరేష్ సహకారంతో అమెరికాలో ఉంటున్న మద్దెల సురేష్, మద్దెల వెంకన్నలు తమపై ఒత్తిడి చేస్తున్నారు. గ్రామాలలో ఇలాంటి విధ్వంసాలకు తావివ్వకుండా సంబంధిత అధికారులు దీనిపై స్పందించి తక్షణమే విచారణ చేసి వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాదితులు ఉపేందర్ వేడుకున్నాడు.



## బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- **మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి**

**సూర్యాపేట, విశాలభారతి** బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేనారెడ్డి సమక్షంలో సూర్యాపేట మాజీ ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేట మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాలి అనంత రెడ్డి తో పాటు సుమారు 200 మంది బి ఆర్ ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో పదేండ్లు బి ఆర్ ఎస్ నాయకులు మాయ మాటలు చెబుతూ కాలయాపన చేసి పబ్బం గడుపుకున్నారని, పేద ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఒకొక్కటి అమలు చేస్తూ వస్తుందని గుర్తు చేశారు. రుణ మాఫీ చేస్తామని చెప్పి ఐదు సంవత్సరాల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయలేక పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది సమయంలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 లోపు యూనిట్ల విధ్యుత్ వాడుకున్న వారికి బిల్లు లేకుండా చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఆగస్టు 15 లోపు ఒకే విడతలో రెండు లక్షల రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని గుర్తు చేశారు. రైతుల సంక్షేమానికి నిరంతరం కాంగ్రెస్ పార్టీ పాటు పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు, గోగిరెడ్డి వెంకట రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు



## కబడ్డీ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక

**పాలకుర్తి, విశాలభారతి :** మండల కేంద్రంలో కబడ్డీ అసోసియేషన్ మండల కమిటీని జిల్లా సెక్రెటరీ తోటకూర గట్టయ్య ఆధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కూస సతీష్, ఉపాధ్యక్షులుగా పూజారి దీపక్ ఎడవెల్లి సోమేశ్వర్, సెక్రటరీగా ఓరగంటి సురేష్, జాయింట్ సెక్రటరీగా గుండు హరీష్, కొమురెల్లి, కోశాధికారిగా రాణా ప్రతాప్ ను ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా హరీష్ నాగరాజు అఖిల్ ఎన్నుకున్నారు. అలాగే మండల కమిటీ చైర్మన్ గా గంటా రవీందర్ ను నియమించారు. మండల కమిటీ ఎన్నిక అనంతరం కమిటీ సభ్యులు జిల్లా సెక్రెటరీ తోటకూర గట్టయ్యను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో కబడ్డీ క్రీడ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు కుమార్ గౌడ్ , కోశాధికారి ఉప్పలయ్య ,కోటిగంటి శ్రీనివాస్, సోమ్ మల్లు , యాది అదే విధంగా కొడిశాల అశోక్ పాల్గొన్నారు.

# పల్లెల్లో వేడెక్కిన రాజకీయం

- **స్థానిక సమరానికి సై అంటున్న నేతలు**
- **ప్రారంభమైన విందులు**

**వేల్పూర్, విశాల భారతి** స్థానిక సమరం ఆసన్నమైంది. ఇటు సర్పంచుల పదవీకాలం ముగిసి ఆరు నెలలు కావస్తుంది. అలాగే ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలకు కూడా జులై 4న పదవి కాలం ముగియడంతో గ్రామాల్లోని స్థానిక సమరానికి ఇప్పటినుంచే రాజకీయం గ్రామాల్లో వేడెక్కింది. వేల్పూర్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీలు అయిన అంక్సాపూర్ పచ్చల నడుకుడా కూడా మోతే తదితర గ్రామాల్లో ఇప్పటి నుండే పోటీ చేయవలసిన అభ్యర్థులు తమ బలాన్ని నిరూపించుకోవడానికి విందులు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే కులాల వారిగా ఉన్నటువంటి బలం ఉన్న నేతలను తమ వైపు తిప్పుకోవడానికి పావులు కదుపుతున్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రిజర్వేషన్లు మరో పది సంవత్సరాలు ఉంటాయని చెప్పడంతో అదే రిజర్వేషన్లు కొనసాగుతాయని భావిస్తున్న నేతలు పోటీకి సిద్దం అవుతున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సమరానికి కుల గణన ఆధారంగా రిజర్వేషన్లు ప్రకటిస్తారా లేదా గతంలో కొనసాగిన రిజర్వేషన్లని ప్రకటిస్తార అనే విషయం సంశయంగానే మిగిలింది. అయినప్పటికీ రిజర్వేషన్లు ఏదైనా ప్రతి సామాజిక వర్గం నుంచి కొంతమంది బడా నేతలు పోటీకి సిద్ధమవుతూ ఖర్చులకు వెనుకాడకుండా కుర్చీ కోసం వెంపలరాడుతూ విందులను కొనసాగిస్తున్నారు. అయితే స్థానికంగా బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వం కావడంతో వీరి కార్యకర్తలు బలాన్ని పెంచుకోవడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి గత నియోజకవర్గ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థి ఓడిపోయినప్పటికిని తన రాజకీయ బలాన్ని రాష్ట్ర స్థాయిలో ఢిల్లీ స్థాయిలో మంచి పేరు ఉండి ప్రతి ఒక్కరికి నేనున్నానని భరోసా ఇవ్వడంతో బాల్కొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో మరింత ఉత్సాహం నింపింది. అదేవిధంగా కొంతమంది స్థానిక నేతలు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడంతో కాంగ్రెస్ పార్టీకి పల్లెల్లో మంచి పట్టు సాధింపు కొనసాగుతుంది. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు పూర్తి అవుతున్న వేళ స్థానిక సమరానికి గ్రామాల్లోని నేతలు యువనేతలు పోటీకి సిద్ధమవుతూ తమ బలాబలాలను నిరూపించుకోవడానికి ఇప్పటికే రాజకీయాన్ని వేడెక్కిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ఏకగ్రీవంగా ఎన్నికవ్వడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్న అదేవిధంగా గ్రామాల్లోని గ్రామ అభివృద్ధి కమిటీ యొక్క విధివిధానాలను దాటకుండా ఉండడానికి ఈసారి కూడా స్థానిక సమరానికి పోటీ చేయవలసిన అభ్యర్థులకు వేలంపాట ద్వారానే ఎన్నికకు మొగ్గుచూపుతున్నట్టుగా సమాచారం. సర్పంచ్ కుర్చీ కోసం ఆరాటపడుతున్న నేతలు 40 నుంచి 50 లక్షల వరకు వేలంపాట కూడా సిద్ధమవుతున్నారు. అలాగే గ్రామాల్లో కులాల వారీగా ఉన్నటువంటి నేతలను ఇప్పటినుంచి ప్రసన్నం చేసుకుంటూ స్థానిక ఎన్నికల్లో తనకే మద్దతు ఇవ్వాలని విందులు ఏర్పాటు చేస్తూ రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారు. అయితే గతంలో ఉన్న రిజర్వేషన్లు ఉన్నట్టయితే గతంలో పోటీ చేసిన అభ్యర్థులే వేల్పూర్ మండలంలో దాదాపు 10 గ్రామాలలో పాత అభ్యర్థులే పోటీ చేయడానికి సిద్ధమవుతున్నట్టు సమాచారం. గతంలో సర్పంచ్ గా ఎన్నికైన వ్యక్తి కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్న వేళ గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నిధులను అందజేసి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఈసారి స్థానిక ఎన్నికల్లో పోటీ చేయవలసిన అభ్యర్థులు అదేవిధంగా కొనసాగుతుందని ఉద్దేశంతో కొంతమంది ఆశావాహులు తమ ఆర్థిక బలాన్ని స్థానిక బలాన్ని నిరూపించుకోవడానికి గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నారు. సర్పంచిగా పోటీ చేసిన వ్యక్తి గ్రామంలో జవాబుదారితనం ఎక్కువగానే ఉంటుందన్న విషయం గతంలో పోటీ చేసిన అభ్యర్థులు అనుభవించిన విషయాలను కొత్త నేతలకు చెప్పినప్పటికిని తమ ఉత్సాహాన్ని వెనక్కి రాకుండా ఖచ్చితంగా పోటీ చేయాలనే నిర్ణయించుకున్నారు. ఈసారి అంక్సాపూర్ పడగల్ మోతే తదితర గ్రామాలలో 25 సంవత్సరాల్లోపే వయసు ఉన్నవారు పోటీకి సిద్ధమవుతున్నట్లుగా సమాచారం. గ్రామాల్లోని ఉన్నటువంటి యువజన సంఘాలను తమకు మద్దతు ఇవ్వాలని ఇప్పటినుండే వారిని ప్రసన్నం చేసుకోవడం ఆశ్చర్యాన్ని కల్పిస్తుంది. ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున సునీల్ రెడ్డి సేవా కార్యక్రమాలు అతను చేసినటువంటి పేదలకు అండదండగా ఉంటూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్నటువంటి సునీల్ రెడ్డి వర్గం ఈసారి స్థానిక ఎన్నికల్లో సమరానికి గట్టిగానే పోటీ ఇస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ స్థానిక సమరాల్లో ప్రతి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచ్ గా ఉండాలని నిర్ణయం గట్టిగానే ఉన్నట్టుగా తెలుస్తుంది. ఒకవేళ కొన్ని గ్రామాలలో వేలంపాట నిర్వహించినట్టయితే బిఆర్ఎస్ పార్టీ నుంచి కొంతమంది నేతలు పదవిని దక్కించుకునే ప్రయత్నం చేసినప్పటికీని ఆ ప్రయత్నాన్ని విఫలం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా దానిని విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలు కూడా వారు ఇప్పటి నుంచే చేస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గ ఎన్నికల్లో కొన్ని కారణాలవల్ల రాష్ట్రంలో ప్రభుత్వాన్ని కొనసాగించలేకపోవడం రైతుల పట్ల నిష్పక్షపాతంగా వ్యవహరించినప్పటికిని కొన్ని పనులు వ్యతిరేక దిశగా వెళ్లినందున రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి మొగ్గు చూపారు. జులై 4న ఎంపీటీసీ జడ్పిటిసిల పదవీకాలం కూడా ముగియడంతో స్థానిక నేతలు మండలాల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరి తమ నేతను ప్రసన్నం చేసుకోవడానికి చాలామంది ప్రయత్నిస్తున్నట్లుగా సమాచారం. ముఖ్యంగా వేల్పూర్ గ్రామంలోని గతంలో సర్పంచ్ పదవికి బిజెపి నేతకు పట్టం కట్టినప్పటికిని ఈసారి స్థానిక సమరంలో కాంగ్రెస్ పార్టీ పట్టు సాధించి ఉంది. ఈసారి రాష్ట్రంలో ఇటు బిజెపి ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి పోటీగా భావించినప్పటికీ కొన్ని సందర్భాల్లో కొన్ని నియోజకవర్గాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం గట్టి పోటీని ఇచ్చింది. ఇప్పుడున్న ప్రభుత్వం తమ వాగ్దానాల నెరవేర్చినట్లు అయితే కచ్చితంగా స్థానిక సమరంలో రాష్ట్రస్థాయిలో బోని కొడుతుందని విశ్వాసంగా ఉన్నట్లుగా తెలుస్తుంది. ఆగస్టు 15 వరకు రుణమాఫీ పూర్తి చేస్తామని తెలిపిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు వాగ్దానాలో నాలుగు వాగ్దానాలు నెరవేర్చిన ప్రభుత్వం ఈ రుణమాఫీ ప్రకటించినట్లయితే రైతుల విశ్వాసాన్ని నింపి తమ ఆధిపత్యాన్ని నిరూపించుకునే అవకాశం ఉంది. అలాగే దాదాపు ధరణి సమస్యలు పరిష్కారానికి ఇప్పటికే కమిటీని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సమరానికి ముందే భూ సమస్యల పరిష్కారానికి ముందడుగు వేసింది. దీనివల్ల ఇటు రుణమాఫీ అతను ధరణి సమస్యల పరిష్కారం చేయడంతో రైతుల్లో ఉత్సాహం వచ్చి కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల్లో అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీకే అప్పచెప్పే కార్యక్రమాన్ని కొనసాగిస్తారు. అదేవిధంగా బాల్కొండ నియోజకవర్గంలోని దాదాపుగా చాలామంది నేతలు బడా నేతలు బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్ పార్టీ లోకి వెళ్లడం కూడా టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఒకింత వెనుకబడి అవకాశం ఉన్నట్లుగా కనిపిస్తుంది. ఏది ఏమైనా అప్పటికిని స్థానిక సమరం ఇప్పటినుంచి ఆసన్నమైంది.



## ప్రభుత్వ ఆస్పత్రి, జూనియర్ కళాశాల మంజూరు చేయాలి

**కల్వకుర్తి, విశాల భారతి** కడ్తాల్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రితో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు బుధవారం వినతి పత్రం అందజేశారు. కడ్తాల్ మండలంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమ సందర్భంగా మండలానికి వచ్చిన మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లురవి లకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్, రేవంత్ మిత్రమండలి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు క్యామ రాజేష్, యూత్ పట్టణ అధ్యక్షుడు భానుకిరణ్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కడ్తాల్ మండలం కేంద్రానికి గత ప్రభుత్వంలో ఎటువంటి ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పడలేదని వినతి పత్రంలో పేర్కొన్నట్లు చెప్పారు. ప్రభుత్వ హాస్పిటల్ లేక పేద ప్రజలు చాలా సమస్యలతో బాధపడుతున్నారని, 24/7 హాస్పిటల్స్ లేక రాత్రిపూట ఏమైనా అనుకోని ప్రమాదాలు జరిగితే చికిత్సకు ఎక్కడికి వెళ్లాలో తెలియక తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో హైదరాబాద్ ఆస్పత్రులకు చేరుకునే లోపు జరగాల్సిన నష్టం జరిగిపోతోందని తమ గోడును వెళ్ళబుచ్చారు. రేవంత్ మిత్రమండలి, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గత సంవత్సరంలో రెండు రోజుల నిరాహార దీక్ష చేపట్టడం జరిగిందని, దీని గురించి గత ప్రభుత్వం పట్టించుకోకపోగా మాపైనే కేసులు నమోదు అయ్యాయని పేర్కొన్నారు. ఇట్టి విషయంలో మంత్రులు సానుకూలంగా స్పందించి త్వరలోనే కడ్తాల్ మండల కేంద్రానికి ప్రభుత్వ హాస్పిటల్, జూనియర్ కళాశాల ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు పాల్గొన్నారు.



## కష్టపడ్డ కార్యకర్తకు ప్రతిఫలం..

- **పిన్నవయసులోనే మార్కెట్ డైరెక్టర్ గా నియమితులు**

**వనపర్తి, విశాల భారతి::** రాజకీయంలో చిన్న, పెద్ద తారతమ్యాలు లేకుండా ప్రజల పక్షాన గళం విప్పి, పార్టీ కోసం శ్రమించే నాయకులకు పట్టం కాంగ్రెస్ పార్టీకి ఉన్న నైతికత అని, గత ప్రభుత్వం లో ఏ కార్యకర్త అయిన పదవులు ఆశిస్తే పైరవీలతో నెట్టుకొచ్చే దౌర్భాగ్య పరిస్థితి ఉండేదని మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆగుపోగు సూరి అన్నారు. బుధవారం మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అగుపోగు సూరి మాట్లాడుతూ... ఆరుగాలం కష్టపడి పనిచేసే రైతుల కష్టాలు తెలిసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని అన్నారు. రైతులు విక్రయించే ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా వనపర్తి మార్కెట్ కమిటీ కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం లాగా ప్రచార హార్భాటాలు కాకుండా రైతుల పక్షాన నిలబడి రైతులకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా, రైతును రాజుగా చేసే విధంగా రైతుల కోసం బృహత్తర కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనన్ని, కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు వడ్లను అరా పెట్టుకుందుకు కల్లాలు లేకుండా చేశారని ఆరోపించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా బాధ్యతలు కల్పించేందుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్, కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, సీనియర్ నాయకులు, స్థానిక కౌన్సిలర్ బాపన్ పల్లి వెంకటేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు పట్టణంలోని 21 వ వార్డులో కొలువుదీరిన పోచమ్మ, కరెమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కందికోట శీను, నందిమల్ల బాలస్వామి, విశ్వం బాబు, గౌతమ్, ఉదయ్, గజ్జల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ముస్లింల సామరస్యానికి ప్రతీకగా మొహరం వేడుకలు



**చింతపల్లి విశాల భారతి** చింతపల్లి మండలం నసర్లపల్లిలో ఘనంగా మొహరం వేడుకలు బుధవారం జరిగాయి. గ్రామ ప్రజలు తమ మొక్కలను చెల్లించి ఆలం కు దట్టీలు సమర్పించారు. గ్రామంలో కొంతమంది యాటపోతులను బలిఇచ్చి కందులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నసర్లపల్లి మాజీ సర్పంచ్ పున్ రెడ్డి సుమతి రెడ్డి, మునగాల వెంకట్ రెడ్డి, తోడేటి వెంకటయ్య, సిరసనగండ్ల వెంకటయ్య సత్యనారాయణ ,శంకర్ కొడదాల నాగార్జున,రవీందర్, కొడిదాల వెంకటయ్య, ముజావర్లు లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## వెల్మల్ గ్రామంలో దొంగల బీభత్సం..

- **భారీగా నగదుచోరీ**

**ఆర్మూర్, విశాల భారతి** నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం వెల్మల్ గ్రామంలో అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. మంగళవారం రాత్రి ఇళ్లలోకి దొంగలు చొరికి పాల్పడ్డారు. విజువల్స్ సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. రాత్రి తాళాలు వేసిన మూడు ఇళ్లలో భారీ చోరీకి పాల్పడ్డారు. మార్కెట్ వీధిలో గల ఆర్ఎంపీ డాక్టర్ బొడ్డు చంద్రశేఖర్, డీకంపల్లి రోడ్డులో గల నివాసముంటున్న బర్లపాటి ప్రవీణ్, గురుకులంలో టీచర్ పోస్టు రావడంతో పోస్టింగ్ తీసుకోవడం కోసం ఇంటికి తాళం వేసి హైదరాబాద్ కు వెళ్లగా అది గమనించిన దొంగలు అర్ధరాత్రి ఇంటికి వేసిన తాలాన్ని పగలగొట్టి ఇంట్లోకి చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు. సుమారు 20 తులాల బంగారం, 18 తులాల వెండి, రూ. 11 లక్షల నగదును దొంగలు ఎత్తుకెళ్లారు. ఆనవాళ్లు తెలియకుండా మూడు ఇళ్లల్లో దొంగలు కారంపొడి చల్లారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీంకు సమాచారం ఇచ్చారు. చోరీకి గురైన మూడు ఇళ్లల్లో క్లూస్ టీం ఆధారాలు సేకరించారు. అనంతరం నిజామాబాద్ క్రైమ్ బ్రాంచ్ ఎసిపి సీసీఎస్ కిషన్, క్రైమ్ బ్రాంచ్ సిఐ సురేష్ లు సంఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఓకే రాత్రి గ్రామంలోని మూడు ఇళ్లల్లో చోరీకి పాల్పడంతో గ్రామంలో భయందోళన నెలకొంది. గ్రామంలో అనుమానాస్పదంగా ఎవరైనా తిరిగితే వెంటనే సమాచారం అందించాలని నందిపేట ఎస్సై రాహుల్ తెలిపారు.

# రైతు వేదికలలో పగుళ్లు

- **నాణ్యత లేకుండా పనులు చేసిన కాంట్రాక్టర్లు**
- **కుంగుతున్న ఫ్లోరింగ్**



**ఆర్మూర్, విశాల భారతి.** రైతు వేదికలు పగుళ్లతో దర్శనమిస్తున్నాయి. నాణ్యత లేకుండా కాంట్రాక్టర్లు పనిచేయడంతో ఫ్లోరింగ్ పైభాగం కుంగిపోతుంది. పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ శాఖ అధికారులు చూచిచూడనట్లు వ్యవహరిస్తున్నట్టు తెలుస్తుంది. ఆర్మూర్ నియోజకవర్గంలోని డొంకేశ్వర్ మండల కేంద్రంలోని రైతు వేదిక పరిస్థితి అధ్వానంగా మారింది. నందిపేట మండలంలోని ఉమ్మెడగ్రామంలోని రైతు వేదిక ప్లాట్ ఫామ్ ను ఇప్పటివరకు నిర్మించలేదు. నూతపల్లి రైతు వేదిక ర్యాంపు పూర్తిగా ధ్వంసం అయింది, అయితే గత ప్రభుత్వం రైతు వేదికల నిర్మించడం వలన రైతులను చైతన్యవంతం చేయాలని ఉద్దేశంతో వీటిని నిర్మించారు. రైతులంతా ఒక దగ్గరికి చేరుకుని వ్యవసాయం, మరియు సాగు చేసే పంటల విధానంపై మాట్లాడుకోవడానికి అప్పటి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికలను నిర్మించింది. ప్రతి 5 వేల ఎకరాలకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి ఒక్కో క్ల స్టర్ కు ఒక రైతు వేదిక నిర్మాణం కొరకు అప్పటి ప్రభుత్వం 22 లక్షల వ్యయంతో నిర్మించి రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. కానీ ఇప్పుడు మూన్నాళ్లకే పగుళ్లు రావడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్లు రాజకీయ నాయకుల ఒత్తిడికి తలోగ్గి, నాణ్యతను పట్టించుకోలేదని విమర్శలున్నాయి,

**రైతు వేదికల నిర్వహణ లో అలసత్వం**

రైతు వేదికల నిర్వహణలో వ్యవసాయ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తుంది, రైతు వేదిక నిర్వాహనకు నెలకు రూ.9వేలు ప్రభుత్వం అందిస్తున్నది వేదిక కేంద్రంగా వారంలో రెండు రోజులు వ్యవసాయ అధికారులు రైతులతో సమావేశం నిర్వహించి పంటల సాగుపై శిక్షణ ఇవ్వాలి. రైతుబంధు, రైతు బీమా, ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కలిగించి రైతులకు అందుబాటులో ఉండాలి.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

- **ఆర్.ఎం.పి పిఎంపి పట్టణ అధ్యక్షులు పోలు శ్రీనివాస్**



**బెల్లంపల్లి, విశాల భారతి** బెల్లంపల్లి పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పటానికి ఆర్ఎంపి పి.ఎం.పి వైద్యులు పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు, అనుభవ వైద్యులు పోలు శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తగా ఉన్న ఆర్ఎంపి పి.ఎం.పి లకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షణీయమని తెలిపారు. బెల్లంపల్లి ఆర్ఎంపి పి.ఎం.పి ల తరపున బెల్లంపల్లి కాంటా చౌరస్తాలో పాలాభిషేకం, చేశామని తెలిపారు. అదే విధంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీ మరిచి ఇంతవరకు శిక్షణ పొందిన వైద్యులకు సర్టిఫికెట్లు ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీ వచ్చాక ఆర్ఎంపీలకు మంచి రోజులు వచ్చాయని తెలియజేశారు.



## గ్రామాలలో యదేచ్ఛగా తిరుగుతున్న గ్రామ సింహాలు

- **బయట తిరగాలంటే జంకుతున్న ప్రజలు**

**ఆర్మూర్, విశాల భారతి** ఆర్మూర్ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో గ్రామ సింహాలు యదేచ్ఛగా తిరుగుతున్నాయి. మార్చి నెలలో కొన్ని కుక్కలు నందిపేట మండలంలో గేదెలపై దాడి చేశాయి. కుక్కలు కొందరిని గాయపరిచాయి. గ్రామాలలో సైతం కాకుండా పట్టణాలలో, పంట పొలాల్లో సైతం యదేచ్ఛల తిరుగుతూ అటువైపు వెళ్ళే ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. కొన్ని గ్రామాలలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కుక్కల సంతానాన్ని తగ్గించే ప్రయత్నం చేశారు . ఒక గ్రామం నుండి ఇంకొక గ్రామానికి వెళ్లడం వలన పూర్తి ఫలితం రాలేకపోయింది. పాఠశాలల నుండి తిరిగి వచ్చే విద్యార్థులు రోడ్డుపై వెళ్లాలంటే భయపడుతున్నారు. ఎటువైపు నుండి కుక్కలు వచ్చి కరుస్తాయని తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్చ్ 10వ తేదీన కుక్కకాటుకు గురై నందిపేట్ మండల కేంద్రానికి చెందిన బొడ్డు మహేష్ మృతి చెందిన విషయం తెలిసిందే. ఒక నిండు ప్రాణం పోవడంతో కుటుంబ సభ్యులు తీవ్రంగా మనోవేదనకు గురయ్యారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు స్పందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**సంబంధిత అధికారుల చర్యలు శూన్యం:**

రోజురోజుకు పెరిగిపోతున్న కుక్కల బెడదతో జనం బెంబేలెత్తిపోతున్నారు. గుంపులుగా తిరుగుతున్న కుక్కలను చూసి నడుచుకుంటూ వెళ్లేవారు భయపడుతున్నారు. వాహనదారులను సైతం వెంబడిస్తూ తన ప్రతాపాన్ని చూపిస్తున్నాయి. కుక్కలను నియంత్రించాలని గ్రామాల్లోని ప్రజలు అధికారులను కోరుతున్నారు.



## దశరథ్ నాయక్ అరెస్టుకు నిరసనగా బీఆర్ఎస్ నాయకుల ధర్నా

**కల్వకుర్తి విశాల భారతి** కడ్తాల్ మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్ ముందస్తు అరెస్టును నిరసిస్తూ కడ్తాల్, తలకొండపల్లి మండలాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రధాన రహదారులపై ధర్నా రాస్తారోకో చేపట్టారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్, తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలిత జ్యోతి ఆధ్వర్యంలో దశరథ్ నాయక్ ని వెంటనే విడుదల చేయాలంటూ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసన చేస్తున్న బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శంకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మత సామరస్యానికి ప్రతీక మొహరం పండగ

- **ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**వనపర్తి, విశాల భారతి:** హిందూ ముస్లిం కలిసి నిర్వహించుకునే మొహరం పండుగ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం మొహర్రం పండుగను పురస్కరించుకొని మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య పీర్లగుట్టపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పీర్లగుట్టపై ఉన్న పీర్లకు ఆయన దట్టి సమర్పించి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహరం



**ఆర్మూర్, విశాల భారతి** మొహరం పండుగను మతాలకతీతంగా బుధవారం రోజు నందిపేట మండలంలోని ఉమ్మెడ, మాయాపూర్ గ్రామాలలో జరుపుకున్నారు. మొహరం పండుగ సందర్భంగా పీర్లను డప్పు వాయిద్యాలతో వీధివీధిన ఊరేగించారు. పీర్లను దర్శించుకోవడానికి ప్రజలు రావడంతో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం అలైతులై ఆడుతూ ఈదు, బెల్లం సమర్పించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## అన్నదాత అభ్యున్నతికి అందరం కలిసి పని చేద్దాం

- **ప్రతి పదవులు ప్రజలు పెట్టిన బిక్ష**
- **ప్రతిరోజు 3గంటలు రైతు సమస్యలపై దృష్టి సారించాలి**

**వనపర్తి , విశాల భారతి::** అన్నదాతల శ్రేయస్సు, అభివృద్ధే, ధ్యేయంగా ప్రతి ఒక్కరం పని చేద్దామని రైతు సమస్యల పరిష్కారం కోసం ప్రతిరోజు మూడు గంటల సమయాన్ని కేటాయించి వారి సమస్యలను పరిష్కరించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి మార్కెట్ యార్డులో నూతనంగా నియమితులైన అధ్యక్ష ఉపాధ్యక్ష డైరెక్టర్ ల ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. రైతు శ్రేయస్సునే పరమావధిగా భావించి రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని గురువారం మధ్యాహ్నం నాటికి లక్ష రూపాయల వరకు రుణాలున్న ప్రతి రైతుకు లక్ష రూపాయల రుణమాఫీ అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మొదటి వారంలో రూ . లక్ష యాభై, రెండో వారం 2 లక్షల వరకు రుణమాఫీ అవుతుందని రైతులెవ్వరు అధైర్య పడకూడదని రుణం తీసుకున్న ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా ఆగస్టు 15వ తేదీ లోపే అందరూ రైతులకు రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుంటుందని ఆయన అన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి కట్టిన ఒకే ఒక్క కాలేశ్వరం ప్రాజెక్టు కుప్పకూలిపోయిన సంగతి అందరికీ తెలిసిందేనని ఆయన అన్నారు. ప్రజా ప్రతినిధులుగా తాము అనుభవిస్తున్న పదవులన్నీ నియోజకవర్గ ప్రజలు పెట్టిన భిక్ష అని వారి శ్రేయస్సు కోసం పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా మొదట ఆయన మార్కెట్ యార్డ్ నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఛాంబర్ లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి డైరెక్టర్లు అందరిని శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మొహర్రం సందర్భంగా బెల్లంపల్లిలో షర్బత్ పంపిణీ

**బెల్లంపల్లి, విశాల భారతి** బెల్లంపల్లిలోని కాంట చౌరస్తా వద్ద మొహర్రం పండుగను పురస్కరించుకొని పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ ముక్తర్ ఆధ్వర్యంలో షర్బత్ పంపిణీ చేశారు. మొహరం అతి పవిత్రమైనదిగా పరిగణించబడుతుందన్నారు. మొహర్రం పండుగను హిందూ, ముస్లింలు కులమతాలకు అతీతంగా ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ లీడర్ కట్ట రామ్ కుమార్ మాట్లాడుతూ, కేవలం ముస్లింలు మాత్రమే కాకుండా హిందువులు కూడా ఈ పండుగను చేసుకుంటారు. చాలా భక్తిశ్రద్ధలతో ఈ పది రోజుల పాటు ప్రత్యేక పూజలు చేస్తారు. మరికొన్ని చోట్ల అయితే పది రోజుల పాటు పెద్దపులి వేషాలు వేస్తూ ఊరంతా తిరుగుతూ ముస్లింలతో పాటు హిందువులు కూడా కలుపుకుని ఈ పండుగ జరుపుకుంటారని తెలియజేశారు. మత సామరస్యం చాటే పండుగ అందరూ ఒక్కటి అని, తెలియజేసే గొప్ప పండుగ అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు కట్ట రామకుమార్, యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ వృద్ధాశ్రమంలో ఘనంగా జన్మదిన వేడుకలు

**చింతపల్లి, విశాల భారతి** చింతపల్లి మండల కేంద్రంలో గల ఆదర్శ వృధాశ్రమంలో నసర్లపల్లి గ్రామానికి చెందిన కొడిదాల నాగార్జున జన్మదినం సందర్భంగా బుధవారం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, భోజనవసతిని కల్పించారు. కేక్ కట్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అంటూ వృద్ధాశ్రమంలో తన జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. వృద్ధులు తన తల్లిదండ్రులు లాంటివారిని, దేవుని ఆశీస్సులు పెద్దలఆశీస్సులు తనపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. అనంతరం నాగార్జునను ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయుష్షుతో జీవించాలని వృద్ధులు నాగార్జునను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకలో కొడిదాల గణేష్, రాసిక శివ,పి. వెంకటేష్,పసుపుల జగన్, కన్నయ్య, పి. భరత్,పి. భాగ్యలక్ష్మి, శ్యామల, తేజశ్రీ, పూజశ్రీ తదితర మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం,
18.07.2024
హైదరాబాద్

vishalabharathi Telugu Daily



# విజయ్ సేతుపతి "విడుదల 2" ఫస్ట్ లుక్

దర్శకుడు వెట్రిమారన్ రూపొందించిన "విడుదల పార్ట్ 1" థియేట్రికల్ గా ఘన విజయం సాధించినప్పటి నుంచి సెకండ్ పార్ట్ పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. "విడుదల 2" సినిమా రిలీజ్ కోసం సినీ ప్రియులు, ట్రేడ్ వర్గాలు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో విజయ్ సేతుపతి, సూరి ప్రధాన పాత్రల్లో నటించిన విడుదల 2 ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేశారు మేకర్స్. ఈ చిత్రాన్ని ఆర్ఎస్ ఇన్ఫోటైన్ మెంట్ బ్యానర్ పై ఎల్రెడ్ కుమార్ నిర్మించారు. తెలుగు తమిళంలో "విడుదల 2" ఫస్ట్ లుక్ రిలీజైంది. ఈ సందర్భంగా నిర్మాత ఎల్రెడ్ కుమార్ మాట్లాడుతూ - విడుదల పార్ట్ 1 సినిమాకు మూవీ లవర్స్ నుంచి వచ్చిన హ్యూజ్ రెస్పాన్స్ మా టీమ్ అందరికీ ఎంతో సంతోషాన్ని కలిగించింది. విడుదల పార్ట్ 1 మూవీ అంచనాలు మించి విజయం సాధించింది. కమర్షియల్ అంశాలతో పాటు రియలిస్టిక్ అప్రోచ్ తో తెరకెక్కిన ఈ సినిమా ఈతరం దర్శకులకు స్ఫూర్తినిచ్చింది. యాక్టర్ సూరికి విడుదల పార్ట్ 1 మూవీ సక్సెస్ ఎంతో పేరు తెచ్చింది. విజయ్ సేతుపతి బ్లాక్ బస్టర్ హిట్ మహారాజ తర్వాత వస్తున్న చిత్రంగా విడుదల 2పై మరింత హైప్ క్రియేట్ అవుతోంది. ప్రేక్షకులను మరింత ఆకట్టుకునేలా విడుదల 2 సినిమాను మీ ముందుకు తీసుకొస్తున్నాం. దర్శకుడు వెట్రిమారన్ ఈ సినిమాను తనదైన శైలిలో తీర్చిదిద్దుతున్నారు. స్వరజ్ఞాని ఇళయరాజా సంగీతం విడుదల 2 మూవీకి మరో ఆకర్షణ కానుంది. చిత్రీకరణ పూర్తి చేసుకున్న విడుదల 2 సినిమాను ఈ ఏడాది చివరలో థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నాం. భవానీశ్రీ, రాజీవ్ మీనన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, చేతన్, మంజు వారియర్, అనురాగ్ కశ్యప్ లాంటి ప్రతిభావంతమైన నటీనటులు విడుదల 2లో ప్రేక్షకుల్ని ఆకట్టుకోబోతున్నారు. ఈ సినిమా ట్రైలర్, ఆడియో , థియేట్రికల్ రిలీజ్ డేట్స్ ను త్వరలో అనౌన్స్ చేస్తాం. అన్నారు.



# 11 నిమిషాల 51 సెకన్లు తగ్గిన భారతీయుడు 2

కమల్ హాసన్ కథానాయకుడిగా, శంకర్ దర్శకత్వంలో లైకా నిర్మించిన ఈ చిత్రం 'భారతీయుడు 2' సోషల్ మీడియాలో మిశ్రమ సమీక్షలను అందుకుంది, అయితే మాస్ నుండి భారీ స్పందన వస్తోంది. కొత్త వెర్షన్, 11 నిమిషాల 51 సెకన్లకు తగ్గించబడింది, ఇప్పుడు కుటుంబ సభ్యులతో చూడడానికి మ్యాట్నీ షో నుండి అన్ని థియేటర్లలో ప్రదర్శించబడింది.

# సిల్వర్ ఫ్రాకులో శ్రీయ

సిల్వర్ బ్లౌజులో గుండె గుభేల్మనిపిస్తోంది. వరుసగా డిజైనర్ గౌనుల్లో ఈ సీనియర్ నటి అందచందాలు హృదయాలను గెలుచుకుంటున్నాయి. ఇప్పటికింకా నా వయసు నిండా పదహారే! అనే రేంజులో కనిపిస్తోంది ఈ బ్యూటీ. అయితే సదరు బ్యూటీ వయసు ఎంతో తెలిస్తే షాక్ తినకుండా ఉండలేరు. ఇంతకీ ఈ బ్యూటీ వయసు ఎంత? అంటే.. అక్షరాలా నలభై ఒకటి. ఇంత లేట్ వయసులోను శ్రీయ తనదైన అందం రూపలావణ్యంతో మతులు చెడగొడుతోంది.ఈ వేషధారణ చూడగానే అభిమానులు రెచ్చిపోతున్నారు. 41 వయసులో ఉన్నా ఇంకా శ్రీయలో టీనేజీ వైబ్స్ మిస్ కావడం లేదని కితాబిచ్చేస్తున్నారు. అందమైన చిరునవ్వు.. చేప కళ్లతో గుండెల్ని గిల్లేస్తోందని కూడా అభిమానులు పొగిడేస్తున్నారు. తాజా ఫోటోషూట్ లో రకరకాల డిజైనర్ గౌనుల్లో శ్రీయ ఎంతో అందంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. 2001లో సినీ అరంగేట్రం చేసినప్పటి నుండి సౌత్ - నార్త్ రెండు పరిశ్రమల్లోను సుపరిచితురాలిగా మారిన శ్రీయ విదేశీ క్రీడాకారుడు ఆండ్రీ కోశ్చీవ్‌ని పెళ్లాడిన సంగతి తెలిసిందే. పెళ్లయి బిడ్డకు జన్మనిచ్చినప్పటికీ ఈ రోజు కూడా తనపై ప్రశ్నార్థకమైన చూపుల తాకిడిని అనుభవిస్తున్నట్లు జాతీయ మీడియా ఇంటర్వ్యూలో వెల్లడించింది. పరిశ్రమలోని మహిళా నటీనటులను పనికిమాలిన వ్యక్తులుగా భావిస్తారా? అనే ప్రశ్నకు శ్రీయ సమాధానం ఇచ్చింది. `అన్ని సమయాల్లో` ఇలానే జరుగుతుందని శ్రీయ చెప్పింది. నాకు ఇలానే అనిపిస్తుంది. అందుకే నేను నా పాత స్నేహితులను ఇష్టపడుతాను.. తిరిగి వారితోనే నాణ్యమైన సమయాన్ని గడుపుతాను.. అని తెలిపింది. శ్రియా శరణ్ ప్రస్తుతం తన తదుపరి సిరీస్ `షోటైమ్` విడుదల కోసం ఎదురుచూస్తోంది. ఈ సిరీస్ కోసం ఎంపిక చేసుకున్న కథాంశం సినీపరిశ్రమ నేపథ్యంలో ఆద్యంతం రక్తి కట్టించేదే. ఇక్కడ అబద్ధాలు, మోసం, అధికారం, స్టార్‌డమ్ సహా చిత్ర పరిశ్రమలో తెరవెనుక వ్యవహారాలపై తెరకెక్కిన వెబ్ సిరీస్ ఇది అని శ్రీయ తెలిపింది. తాను డేటింగ్ వ్యవహారాల గురించి నిజం ఎప్పుడూ చెప్పలేదని శ్రీయ అంది. ``నేను చాలా అబద్ధాలు చెప్పాను. నేను ఎవరితోనైనా డేటింగ్ చేస్తుంటే మీడియాతో `అతడు కేవలం స్నేహితుడు మాత్రమే` అని చెప్పాను. నేను డేటింగ్ చేస్తున్న ఎవరినీ ఎప్పుడూ అంగీకరించలేదు. నేనెప్పుడూ చూడను అని తెలిసినా కూడా సినిమా నాకు నచ్చిందని కూడా చెప్పిన సందర్భాలున్నాయి..అని తెలిపింది. ఇలాంటి అబద్ధాలు చాలా భయంకరమైనవి అని కూడా అంది. ఎప్పుడైనా నేను నాకు నచ్చింది చేస్తాను.. పరిశ్రమ ఎలా గ్రహిస్తుంది..? ఇతరులు మమ్మల్ని ఎలా చూస్తారు? అనేది వారి సమస్య.. మనది కాదు! అని కూడా శ్రీయ వ్యాఖ్యానించింది. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ లో షో టైమ్ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది.



# ఫిలింఫేర్ నామినేషన్స్ లో "మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి"



యంగ్ టాలెంటెడ్ హీరో నవీన్ పొలిశెట్టి, స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి జంటగా రూపొందిన రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' గతేడాది సెప్టెంబర్ 7న రిలీజై ఘన విజయాన్ని సాధించింది. ఈ సినిమా తాజాగా అనౌన్స్ చేసిన ఫిలింఫేర్ సౌత్ 2024 నామినేషన్స్ లో సత్తా చాటింది. మూడు మేజర్ కేటగిరీల్లో ఈ సినిమాకు నామినేషన్స్ దక్కాయి. బెస్ట్ యాక్టర్ మేల్ గా నవీన్ పోలిశెట్టి, బెస్ట్ యాక్టర్ ఫీమేల్ గా అనుష్క శెట్టి, బెస్ట్ మూవీ కేటగిరీల్లో "మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి" నామినేషన్స్ అందుకుంది. నవీన్ శెట్టి స్టాండప్ కమెడియన్ గా నవ్వించడమే కాదు ఎమోషనల్ గా పర్ ఫార్మ్ చేసి మెప్పించాడు. అనుష్క శెట్టి నటనలోని భావోద్వేగాలు ప్రేక్షకుల్ని కదిలించాయి. ఎమోషనల్ ఎంటర్ టైనర్ గా సకుటుంబ ప్రేక్షకులకు అలరించింది "మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి". నామినేషన్స్ పొందిన మూడు మేజర్ కేటగిరీల్లో ఈ సినిమా ఫేవరేట్ గా ఉంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ యువీ క్రియేషన్స్ బ్యానర్‌పై మహేష్ బాబు.పి దర్శకత్వంలో వంశీ, ప్రమోద్ నిర్మించారు. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ ప్రేక్షకులు ఆదరణ పొందింది "మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి.

# ఆగస్టు 2న "బడ్డీ"



అల్లు శిరీష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ "బడ్డీ". గాయత్రి భరద్వాజ్, ప్రిషా రాజేశ్ సింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞాన వేల్ రాజా నిర్మిస్తున్నారు. శామ్ ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్నారు. నేహ జ్ఞానవేల్ రాజా కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. అడ్వెంచరస్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఈ సినిమా తెరకెక్కింది. ఆగస్టు 2న "బడ్డీ" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇండియన్ సిల్వర్ స్క్రీన్ మీద ఒక కొత్త అటెంప్ట్ గా "బడ్డీ" సినిమా ఉండబోతోంది. ఈ సినిమాకు హిప్ హాప్ తమిళ అందించిన సాంగ్స్ ఇప్పటికే రిలీజై ఛాట్ బస్టర్స్ అయ్యాయి. "బడ్డీ" సినిమా ట్రైలర్ కొత్త సినిమాటిక్ ఎక్స్‌పిరియన్స్ ఇచ్చి భారీ రెస్పాన్స్ తెచ్చుకుంది. ఆగస్టు 2న రిలీజ్ కాబోతున్న "బడ్డీ" సినిమాపై మంచి ఎక్స్ పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి.

# డార్లింగ్ అనే టైటిల్ చాలా ప్రేమతో పెట్టాం

హీరో ప్రియదర్శి :



ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ 'డార్లింగ్'. అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రం ఎంటర్టైనింగ్ ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. డార్లింగ్ జూలై 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో ప్రియదర్శి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**కమెడియన్ గా మొదలై సీరియస్ కథలు చేస్తూ డార్లింగ్ తో లవర్ బాయ్ గా వస్తున్నారు.. ఎలా అనిపిస్తోంది ?**

ఐ ఫీల్ వెరీ హ్యాపీ. కంటెంట్ కి మంచి రోజులు వచ్చాయని భావిస్తాను. కొత్త కథలు, వినూత్నమైన ఆలోచనలని ప్రేక్షకులు ఇష్టపడుతున్నారు. మల్లేశం, బలగం, సేవ్ ది టైగర్స్ కి వచ్చిన రెస్పాన్స్ చూస్తుంటే... ఫ్యామిలీ డ్రామాకి ఎప్పుడూ స్పేస్ వుందని నిరూపించాయి. ఫ్యామిలీ డ్రామాలు ఇండియన్ సొసైటీలో ఎవర్ గ్రీన్. నటుడిగా నేర్చుకోవడానికి ఎంతో అవకాశం దొరుకుతుంది. రిలేట్ చేసుకునే కథలు చెప్పడంలో మజా వేరుగా వుంటుంది.

**డార్లింగ్ ఆన్ పేపర్ సీరియస్ కథలా అనిపిస్తోంది, దాని హ్యుమర్ అండ్ ఎంటర్ టైనింగ్ చెప్పడం ఛాలెజింగ్ గా అనిపించిందా?**

జనరల్ గా మ్యారేజ్ ని చాలా స్టీరియోటిపికెల్ అప్రోచ్ లో చూస్తాం. డార్లింగ్ విషయానికి వస్తే.. విమన్ క్యారెక్టర్ స్ప్లిట్ పర్సనాలిటీ అనే స్పెషల్ కండీషన్ వుంటుంది. దిన్ని ప్రజెంట్ చేసిన తీరు చాలా వైవిధ్యంగా వుంటుంది. రెండు క్యారెక్టర్ లు సీరియస్ గా బాధపడుతుంటే ప్రేక్షకుడికి నవ్వొస్తుంది. డార్క్ కామెడీలో వున్న మ్యాజిక్ ఇది. డార్లింగ్ లో అది చాలా అద్భుతంగా ఎక్స్ ప్లోర్ చేశాం.

**ప్రైమ్‌షో ఎంటర్ టైన్‌మెంట్ లో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

మేము కథ తీసుకువెళ్ళే సమయంలో హనుమాన్ ప్రోమో బయటికి వచ్చింది. డార్లింగ్ స్టార్ట్ అయ్యే సమయానికి హనుమాన్ ఫుల్ పోస్ట్ ప్రొడక్షన్ నడుస్తోంది. డార్లింగ్ ని చేయాలనే నిర్ణయం ముందే తీసుకున్నారు. నిరంజన్ గారు, చైతన్య గారు ట్రూ డార్లింగ్స్. ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు.

**డైరెక్టర్ అశ్విన్ రామ్ గురించి ?**

సందీప్ కిషన్ 'ఏ వన్ ఎక్స్ ప్రెస్' షూటింగ్ సమయంలో ఫస్ట్ టైం అశ్విన్ ని కలిశాను. తను ఈ కథ చెప్పినపుడు చాలా నచ్చింది. అశ్విన్ మంచి లీడర్ షిప్ క్యాలిటీస్ , కమ్యునికేషన్ స్కిల్, క్లియర్ విజన్ వున్న దర్శకుడు. రానున్న రోజుల్లో పెద్ద డైరెక్టర్ అవుతాడు.

**డార్లింగ్ టైటిల్ పెట్టడం ప్రెషర్ అనిపించిందా ?**

షర్ వుంది. అయితే స్క్రిప్ట్ మీద నమ్మకం వుంది. ఈ సినిమాకి పెర్ఫెక్ట్ టైటిల్ ఇది. డార్లింగ్ అనే టైటిల్ చాలా ప్రేమతో పెట్టాం.



# ఆగస్ట్ 9న భవనమ్

అనేక బ్లాక్ బస్టర్ చిత్రాలని అందించిన ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ సూపర్ గుడ్ ఫిలిమ్స్ మరో క్రేజీ ప్రాజెక్ట్ తో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సప్తగిరి, ధనరాజ్, షకలక శంకర్, అజయ్, మాళవిక సతీషన్, స్నేహ ఉల్లాల్ ప్రధాన పాత్రలలో బాలాచారి కూరెళ్ల దర్శకత్వంలో రూపొందిన సస్పెన్స్ థ్రిల్లర్ 'భవనమ్'. సూపర్ గుడ్ ఫిల్మ్స్ సమర్పణలో ఆర్ బి చౌదరి, వాకాడ అంజన్ కుమార్, వీరేంద్ర సీర్వి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ 'భవనమ్' రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. ఆగస్ట్ 9న ఈ చిత్రం వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ కానుంది. 'ది హాంటెడ్ హౌస్' అనే ట్యాగ్ లైన్ తో రూపొందిన ఈ చిత్రంలో సస్పెన్స్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో పాటు హ్యుమర్, ఫ్యామిలీ ఫన్ కూడా ఉండబోతుంది. అన్ని వర్గాల ప్రేక్షకులు ఎంజాయ్ చేసేలా ఎక్సయిటింగ్ కంటెంట్ తో ఈ సినిమాని తీర్చిదిద్దారు. సప్తగిరి, ధనరాజ్, షకలక శంకర్, తాగుబోతు రమేష్ , బిత్తిరి సత్తి వీరి పాత్రలన్నీ చాలా అద్భుతమైన ఎంటర్ టైనర్ మెంట్ ని అందించబోతున్నాయి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.